# ' భాషే రమ్యం-సేవే గమ్యం'అనే నినాదంతో సేవా కార్యక్రమాలు

విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త: '

భాషే రమ్యం-సేవే గమ్యం'అనే నినాదంతో జన్మభూమికి మాతృభూమికి రుణం తీర్చుకోవడంలో భాగంగా నార్త్ అమెరికా తెలుగు సంఘం(నాట్స్) వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సన్ ఫ్లవర్ స్కూల్ యాజమాన్యం విభిన్న అవసరాలు కలిగిన పిల్లలకు ప్రత్యేక విద్య, చికిత్సలు (ప్రసంగం, ఫిజియో, నృత్యం, సంగీతం), వృత్తి శిక్షణ సహా అనేక రకాల సేవలను అందించడానికి ముందుకు వచ్చారు. ఈ సేవలను గుర్తించిన నార్త్ అమెరికా తెలుగు సంఘం ఎవల్యూట్స్ సాఫ్ట్వేర్ సంస్థ నిర్వాహకుడు శ్రీని అరసాద సంయుక్తంగా 20 లక్షల రూపాయలు సన్ ఫ్లవర్ స్కూల్ పిల్లల కోసం స్కూల్ బస్ కొనుగోలు చేసే స్కూల్ పిల్లలకు బహుకరించేందుకు ముందుకు వచ్చారు.. ఈ కార్యక్రమం పెద్ద వాల్తేర్ రిలయన్స్ మార్ట్ ఎదురుగా ఉన్న సన్ ఫ్లవర్ స్కూల్ ప్రాంగణంలో సోమవారం జరగనుంది. అలాగే ఆంధ్ర యూనివర్సిటీ పూర్వ విద్యార్థి తాళ్లూరి పూర్ణచంద్రరావు అమెరికాలో ఉంటూ తను చదువుకున్న ఆంధ్ర యూనివర్సిటీలో సర్ విశ్వేశ్వరయ్య హాస్టల్ బిల్డింగ్ లో రీడింగ్ రూమ్ నిర్మాణానికి సహకారం చేస్తూ, 432 అల్యూమినియం మంచాలు తయారు చేయించి హాస్టల్ కి బహూకరించిన సందర్భంగా ఈ కార్యక్రమాలను పర్యవేక్షించడానికి నార్త్ అమెరికా తెలుగు సంఘం ప్రతినిధులు నాట్స్ ఛైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, నాట్స్ అధ్యక్షుడు మదన్ పాములపాటి, కన్వెన్షన్ కన్వీనర్ శ్రీనివాస్ గుత్తికొండ , ప్రెసిడెంట్ ఎలెక్ట్ శ్రీహరి మందడి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ శ్రీనివాస్ పిడికిటి, గత బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ శ్రీనివాస్ అరసాడ, గత ఈసీ సభ్యుడు సురేష్ బొల్లు హాజరవుతున్నారు. ఇక్కడ ఈ కార్యక్రమాల పర్యవేక్షణ బాధ్యతను గౌతు లచ్చన్న బలహీనవర్గాల సంస్థ 'గ్లో' సెక్రటరీ వెంకన్న చౌదరి నిర్వహించనున్నారు.

# నీలమ్మ అమ్మవారి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ



విశాఖపట్నం మార్చి 9, ప్రభాతవార్త:

దక్షిణ నియోజకవర్గ పరిధిలో గల 33 వార్డులో శ్రీశ్రీశ్రీ నీలమ్మ అమ్మవారి జాతర మహోత్సవంలో భాగంగా ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం భక్తులకు వంశీ తన చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి కృపా కటాక్షాలతో, ప్రజలందరూ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు . కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ బీశెట్టి వసంతలక్ష్మి జీకే , కూటమి వార్డు అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### పండుగ వాతావరణంలో

# జనసేన 'ఆవిర్భావ సభ'

### ఎమ్మెల్యే సుందరపు

### ప్రధాని మోదీకి కృతజ్ఞతగా 1000 బైకులతో 14న భారీ ర్యాలీ

ఎలమంచిలి, మార్చి 9, ప్రభాతవార్త:

పిఠాపురంలో ఈనెల 14న జరుగునున్న జనసేన పార్టీ ఆవిర్భావ సభ సన్నాహక సమావేశంలో భాగంగా నియోజవర్గం రాంపల్లి మండలం లోని వెంకటాపురం జనసేన పార్టీ కార్యాలయంలో అచ్యుతాపురం, మునగపాక, ఎలమంచిలి, రాంబిల్లి, నియోజకవర్గాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ సభ ఒక పండుగ వాతావరణంలో జరగబోతుందని ఈ కార్యక్రమానికి మూడు నియోజకవర్గాల నుండి అత్యధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలిరావాలని దానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఈనెల 14న హెూలీ పండుగ తో పాటు జనసేన పండుగ కూడా జరుగుతూ చాలా అరుదైన అంశమని అన్నారు. 14వ తారీఖున సుమారు 1000 బైకులతో మోడీకి కృతజ్ఞతగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు నియోజవర్గంలోని పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను మోడీ ద్వారా సాధించామని ప్రధానమంత్రి మోడీకి కృతజ్ఞతగా ర్యాలీ నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి పార్టీ అధినాయకుడు పవన్ కళ్యాణ్ ఈ రాష్ట్రానికి చేస్తున్న సేవలను భవిష్యత్తులో వారు చేయబోయే పలు కార్యక్రమాలు కూడా ప్రజలకు తెలియజేసి జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేయడం రాజకీయాల్లో తనకు అత్యంత గౌరవాన్ని కలిగించిందని భవిష్యత్తులో వారి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యంగా మన ప్రాంతా అభివృద్ధికి కష్టపడి పనిచేస్తామని పదవులతో సంబంధం లేకుండా ప్రజలు పక్షాన పని చేయడమే నిజమైన రాజకీయంగా భావించే జనసేన పార్టీలో పనిచేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామని, ఈ ఆవిర్భావ సభని విజయవంతం చేయడం బాధ్యతగా తీసుకొని అధిష్ఠానం ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గాల నుండి జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు జనసేన వీర మహిళలు పాల్గొన్నారు.

# ఒకే వేదికపై 216 సామూహిక ఉపనయనాలు

సింహాచలం, మార్చి 9, ప్రభాతవార్త:

సింహాచలం..సింహాచలం స్థానిక శ్రీనివాస కళ్యాణ మండపంలో భారీగా సామూహిక ఉపనయనాలు ఘనంగా జరిగాయి.. విశాఖ జిల్లా, కళింగ వైశ్య యువజన చైతన్య సేవా సంఘం ఆధ్వర్యంలో శివ, విష్ణు మతస్థులకు ఉపనయనాలు జరిగాయి.. 216 మంది వైశ్య యువకులకు సాంప్రదాయ బద్ధంగా ఉపనయనం కార్యక్రమాలు ఉచితంగా జరిపారు.. ముందుగా సింహాద్రి అప్పన్న వరాహ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించిన వైశ్య బ్రహ్మచారులు, ఉపనయనం జరిపించే గురువులను అశ్వవాహనంపై కూర్చుండ బెట్టి ఊరేగింపుగా మండపానికి తీసుకువొచ్చి ఉపనయనం తంతుని జరిపించారు.. గత 3 సంవత్సరాలుగా ఈ ఉచిత ఉపనయనాలు ఈ సంఘం జరిపిస్తోంది.. ఆచార సాంప్రదాయలను ప్రతి ఒక్కరు మరచిపోకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఇటువంటి హిందూ సంప్రదాయలను ముందుకు తీసుకు వెళ్లడం జరిగితోందని, ఇటువంటి కార్యక్రమాలను మా సంఘం ఆధ్వర్యంలో చేపట్టడం ఎంతో ఆనందదాయకమన్నారు నిర్వాహకులు.. సింహాద్రి అప్పన్న పాదాలచెంత జరిపించుకోవాలనే కోరికను స్వామివారి సేవతో ఇక్కడ జరిపించుకుంటున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేలను కలిసిన సింహాచల దేవస్థానం ఈవో

**విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త:**

సింహాచల దేవస్థానం కార్య నిర్వహణ అధికారి కె .సుబ్బారావు అదివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావును విశాఖపట్నం తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబును, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వీరిని స్వామివారి శాలువాతో సత్కరించి స్వామివారి జ్ఞాపక, ప్రసాదాలను అందజేశారు. వీరితో దేవస్థానం సహాయ కార్య నిర్వహణ అధికారి ఎన్ ఆనంద్ కుమార్ తదితరులు ఉన్నారు.

# పలాసలో వైభవ్ జ్యువెలర్స్ నూతన షో రూమ్ ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమం

విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త:

కోస్తా ఆంధ్రా, తెలంగాణాలో ప్రముఖ ప్రాధాన్యత కలిగి వినియోగదారుల ఆధరాభిమానాలతో విశాఖపట్నం, గాజువాక, గోపాలపట్నం, అనకాపల్లి, కాకినాడ, రాజమహేంద్రవరం, తుని, పార్వతీపురం, బొబ్బిలి, శ్రీకాకుళం, విజయనగరం,. రాజాం, అనంతపురము, అమలాపురము, యలమంచిలి, దిల్సుక్నగర్, ఎ.ఎస్.రావ్ నగర్ , మంచిర్యాలలో 18 బ్రాంచీలతో వైభవ్ జ్యూయలర్స్ (మనోజ్ వైభవ్ జెమ్స్ 'ఎన్' జ్యూయలర్స్ లిమిటెడ్) ప్రసిద్ధి పొందిన సంగతి తెలిసిందే. ఉత్తమ నాణ్యత, అనువైన ధరలతో విభిన్న డిజైన్లలో బంగారు ఆభరణాలు, వజ్రాభరణములు, రత్నాలు, వెండి ఆభరణములు, పూజా వస్తువులుతో ఆసంఖ్యాక ఆభరణాల శ్రేణి కలిగి, అసాధారణ అమ్మకాలతో కస్టమర్ల ఆమోదం పొందిన విషయం విదితమే. వినియోగదారుల మనసు గెలుచుకున్న వైభవ్ జ్యువెలర్స్ తాజాగా శ్రీకాకుళం జిల్లా పలాసలో అడుగుపెట్టింది పలాస మెయిన్ రోడ్ లో వైభవ్ జ్యూయలరీ 19వ షోరూమ్ ఆదివారం ప్రారంభోత్సవం చేసుకుంది. ఈ ప్రారంభోత్సవానికి ప్రత్యేక అతిథిలు వెంకన్న చౌదరి, వలాస నియోజకవర్గ సమన్వయకర్త, మళ్ళ కాంతారావు, క్యాష్యు ట్రేడర్, వైభవ్ సంస్థల సి.ఎమ్.డి భారత మల్లికా రత్న కుమారి గ్రంధి, హెూల్టైమ్ డైరెక్టర్, సాయి కీర్తన గ్రంధి, సి.ఓ.ఓ. గౌంట్ల రాఖాల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింధూరి వెంకటేష్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సంధర్భంగా విశిష్ఠ అతిధులు మాట్లాడుతూ వైభవ్ జ్యూయలర్స్ తమ విస్తృతమైన శ్రేణి, అద్భుతమైన పనితనంగల బంగారు ఆభరణాలను ఇప్పుడు పలాస, చుట్టు ప్రక్కల ఉన్న వినియోగదారులకు అందించటం శుభపరిణామమని, అభినందనీయమని ప్రశంసించారు. ఈ సంధర్భంగా వైభవ్ సంస్థ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్, జె. రఘునాథ్ మాట్లాడుతూ వినియోగదారులకు అద్భుత శ్రేణిషాపింగ్ అనుభవంతో పాటు విస్తృత శ్రేణిలో 916 హాల్మార్క్ బంగారు ఆభరణాలు, సర్టిఫైడ్ డైమండ్స్, సాధారణ వెండి వస్తువులు, వెండి వివాహ ఆభరణములు అందించాలనే ఉద్దేశ్యంతో నేడు తమ వైభవ్ జ్యూయలరీ 19వ షోరూము పలాసలో ప్రారంభించుచున్నామని తెలియజేశారు. ప్రారంభోత్సవ కానుకగా బంగారు ఆభరణములపై తరుగు ( వి.ఎ ) 6.9 శాతం నుండి, సాధారణ వెండి వస్తువులు, పట్టీలపై తయారీ ఛార్జీలు లేకుండా, మార్చి 09 నుండి మార్చి 30 వరకు ప్రతీ రూ. 9999లు కొనుగోలుపై ఒక కూపన్ పొంది, డ్రాలో 2 హెూండా ఎక్టివా 110సిసి స్కూటర్లు ఇద్దరు విజేతలకు గెలుచుకొనే అవకాశం తమ పలాస షోరూమ్లో అందిస్తున్నామని, వినియోగదారులు తమ సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ సంధర్భంగా జరిగిన "మన పలాస గురించి తెలుసుకుందాం కాంటెస్ట్ డ్రాలో గెలుపొందిన 7 మంది విజేతలు కాళ్ళరి (గ్రాము 22 క్యారెట్ బంగారు కాయిన్ ) లను అందజేస్తారు.

# 'గీతం' వేదికగా 12 నుంచి నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ 2025

విశాఖపట్నం మార్చి 9, ప్రభాతవార్త:

భారతదేశ అభివృద్ధికి యువ నాయకులను తీర్చిదిద్దే లక్ష్యంతో విక్సిత్ భారత్-2047 పథకంలో భాగంగా, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా ఈనెల 12 నుంచి నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ 2025 ను నిర్వహించనున్నారు.ఈ ఉత్సవం ద్వారా యువతలో ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడంతో పాటు, జాతీయ సమస్యలపై క్రమశిక్షణతో కూడిన చర్చలను ప్రోత్సహించడం, విభిన్న అభిప్రాయాలను గౌరవించే సంస్కృతిని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. అలాగే, పార్లమెంటరీ విధానాలపై అవగాహన పెంచడం, సమర్థుడైన పౌరులుగా తీర్చిదిద్దడం, యువతను జాతీయ నిర్మాణంలో చురుకుగా పాల్గొనేలా ప్రేరేపించడం దీని ప్రధాన ఉద్దేశ్యం.నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే కాకుండా, పాలన, విధాన నిర్ణయ ప్రక్రియలో యువత పాత్రను పెంచడం ఈ కార్యక్రమానికి మరో ముఖ్యమైన లక్ష్యం.ఈ ఉత్సవంలో 5,000 మందికి పైగా విద్యార్థులు పాల్గొంటారని అంచనా. ఆసక్తిగల విద్యార్థులు %ఎంఎష్ఠుతీఫ్.ష్రశీజ.అఅ% వెబ్సైట్ ద్వారా తమ వివరాలను నమోదు చేసుకోవాలి. అలాగే, "విక్సిత్ భారత్ అంటే మీకు ఏమిటి?" అనే అంశంపై ఒక నిమిషం నిడివిగల వీడియోను అప్లోడ్ చేసి, నమోదు ప్రక్రియను పూర్తి చేసి 10 వ తేదీలోగా పంపించాలని నిర్వాహకులు తెలియజేశారు.

# వింత.. విచిత్రం

### మూడు దూడలకు జన్మనిచ్చిన ఆవు

రాజవొమ్మంగి, మార్చి 09, ప్రభాతవార్త

వాతంగి పంచాయితీ ఓగిపాలెం గ్రామానికి చెందిన బీమిరెడ్డి నాగేశ్వరరావు అనే గిరిజన రైతు ఇంట ఆవు ఒకేసారి మూడు దూడలకు ప్రసవించింది. ఒకటి చనిపోగా, మిగతా రెండు ఆరోగ్యంగా ఉన్నాయని పీసా వైస్ చైర్మన్ ముర్ల దేవుడు తెలిపారు. అరుదుగా జరిగే ఈవింత అని రాజవొమ్మంగి పశు వైద్యాధికారి డా. తరుణ్ కుమార్ అన్నారు.

### కార్మికుల భద్రతతోనే

# స్వర్ణాంధ్రప్రదేశ్ కల సాకారం

### కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

**ఘనంగా 54వ జాతీయ భద్రతా వారోత్సవాలు**

పేర్కొన్నారు. జాతీయ భద్రతా వారోత్సవాలలో భాగంగా జిల్లా కార్మిక, కర్మాగార బాయిలర్ మరియు వైద్య భీమా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎన్ టి ఆర్ స్టేడియం వద్ద నుండి స్టేడియం నుండి పెంటకోట కన్వెషన్ సెంటర్ వరకు భద్రత పై అవగాహన ర్యాలీ ని రాష్ట్ర కార్మిక, కర్మాగార శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం స్థానిక పెంటకోట కన్వెన్షన్ హాలులో నిర్వహించిన 54 వ జాతీయ భద్రతా వారోత్సవాలు కార్యక్రమానికి అయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జాతీయ భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని కార్మికులతో పాటు సామాన్య ప్రజానీకంలో కూడా భద్రత పట్ల అవగాహన కల్పించాలన్నారు. అనకాపల్లి జిల్లాలో 884 పరిశ్రమలు ఉన్నాయని, వాటిలో 205 ప్రమాదకరమైన కార్యకలాపాలు నిర్వహించే పరిశ్రమలు ఉన్నాయని, ఈ పరిశ్రమలన్నింటిలో దాదాపు 1,28,000 మంది కార్మికులు పనిచేయుచున్నారని తెలిపారు. ఈ సంఖ్యకు దాదాపు నాలుగు నుంచి ఐదు రెట్లు పరోక్షంగా ఉపాధి పొందే వారు ఉన్నారని, దీనివలన అనకాపల్లి పారిశ్రామిక కేంద్రంగా ఉండడంతో పాటు ప్రమాదాలకు కూడా కేంద్రంగా మారిందని, అందుకే 54వ భద్రత వారోత్సవాలను అనకాపల్లి జిల్లా నుంచి ప్రారంభించడం జరిగిందని మంత్రి తెలిపారు. 54వ జాతీయ భద్రత వారోత్సవా లు "సేఫ్టీ అండ్ వెల్ బీయింగ్ కృషియల్ ఫర్ వికసిత్ భారత్ 2047 " అనే నినాదం తో ప్రారంభించడం జరిగిందని అంటే కార్మికులు భద్రంగా ఉంటేనే రాష్ట్రం భద్రంగా ఉంటుంది. కార్మికుల భద్రతతోనే స్వర్ణాంధ్రప్రదేశ్ కల సాకారం అవుతుంది అనే స్పష్టమైన సందేశం ఇందులో ఇమిడి ఉందన్నారు. ఈ కలను నిజం చేసే బాధ్యత యాజమాన్యాల పైన కార్మికుల పైన మరియు అధికారులందరి పైన ఉందని, ముఖ్యంగా ప్రభుత్వం కొన్ని కీలక బాధ్యతలు తీసుకుంటుందని, అందులో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు గురించి సలహాలు ఇవ్వడానికి వసుధ మిశ్రా గారి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆ కమిటీ రిపోర్ట్ ఒక నెలలో వస్తుందని, నివేదిక వచ్చాక ఆ కమిటీ రిపోర్ట్ ఆధారంగా అన్ని భద్రతా చర్యలను ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరిశ్రమలలో వారు చేపట్టే కార్యకలాపాలు, కార్యక్రమాలపై అవగాహన, శిక్షణ తరగతులు యాజమాన్యం కల్పించాలన్నారు. యాజమాన్యాలు, కార్మికులు, ప్రభుత్వ యంత్రాంగము అందరూ కలిసి జీరో యాక్సిడెంట్స్ అనే నినాదంతోనే పని చేయాలని తెలిపారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ తాను బాధ్యతలు తీసుకున్న తర్వాత నుంచి కర్మాగారాలపై ఎక్కువ దృష్టి పెట్టడం జరిగిందన్నారు. పరిశ్రమలలో ప్రమాదాలపై కార్మికులకు మాక్ డ్రిల్ నిర్వహించి భద్రత పై శిక్షణ ఇవ్వాలన్నారు. ఎంత ఎక్కువ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తే అంత మంచిదని, ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని ఆయన తెలిపారు. యలమంచిలి శాసన సభ్యులు సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ యాజమాన్యం, కార్మికులు సంయుక్త కృషితో జీరో యాక్సిడెంట్ కు కృషి చేయాలన్నారు. ప్రతి కార్మికునికి భీమా సహాయం అందాలంటే ఆయా పథకాలలో నమోదు కావలసి ఉందన్నారు. కార్మికులు వారికి దగ్గరలో గల కార్మిక శాఖ అధికారులను సంప్రదించి బీమా పథకాలపై అవగాహన కల్పించుకోవాలని, కార్మిక శాఖ అధికారులు కూడా ఎప్పటికప్పుడు కార్మికులకు భద్రత, బీమా అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం ఆయా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులందరికీ మంత్రి చేతులు మీదుగా ప్రశంసాపత్రాలు, మెమొంటోలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కర్మాగార శాఖ డైరెక్టర్ చంద్ర శేఖర్ మూర్తి, కర్మాగార సంయుక్త ముఖ్య తనిఖీ అధికారి జె.శివ శంకర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జి ఎం నాగ రాజరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ ఈ ముకుందరావు, ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్, నేవీ, ఫైర్ సర్వీసెస్,హెచ్. పి. సి. ఎల్., బృందాలు మరియు ఎన్ టి పి సి, హెటరో ఫార్మా కంపెనీ అచ్చుతాపురం, పరవాడ కర్మాగారల కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# అన్ని దారులు వెంకన్న సన్నిధి వైపే..!



రాత్రికి రథోత్సవం, 15,16,17 వ తేదీల్లో పుష్పయాగోత్సవం నిర్వహిస్తారు. దీంతో వార్షిక కళ్యాణోత్సవాలు ముగుస్తాయి. స్వామి వార్షిక కళ్యాణోత్సవాలు సందర్భంగా 18 రోజుల పాటు ఉపమాకలో తీర్ధం జరుగుతుంది. పలు ప్రాంతాల నుంచి వచ్చిన చిల్లర వ్యాపారులు ఇక్కడ తాత్కాలింగా కమ్మలు పాకలు వేసుకుని దుకాణాలు ఏర్పాటుచేసుకుని పలు వ్యాపారాలు చేసుకుంటారు. ప్రధానంగా పూర్వం నుంచి వస్తున్న ఆచారం ప్రకారం మసాల దినుసులు వ్యాపారం, నూతన పాత్రలు కొనుగోలు వ్యాపారం ప్రాముఖ్యత సంచరించుకుంటాది. చిన్న చిన్న బొమ్మలు దుకాణాలతోపాటు, తోపుడు బండ్లు, మిఠాయి కొట్టులు తీసుబండరాలు దుకాణాలు ఏర్పాటు చేసుకుంటున్నారు.. మసాలా దీనిసులు వ్యాపారం ఇక్కడ ప్రత్యేకం, చెరుకు కేరళ రకం ఇక్కడికి తీసుకువచ్చారు.

**టీటీడీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు:**

స్వామి వారి కల్యాణోత్సవాలు సందర్భంగా టిటిడి ఆధ్వర్యంలో ఆలయం వద్ద పలు ఏర్పాట్లు చేపట్టారు. ఆలయం లోపల క్లాత్ డెకరేషన్, పరిసర ప్రాంతాల్లోనూ, నక్కపల్లి నుండి ఉపమాక వరకు, మాడవీధుల్లోనూ విద్యుద్దీకరణ చేపట్టారు. స్వామి కల్యాణం తిలకించేందుకు కళ్యాణ వేదిక ను క్లాత్ తో డెకరేషన్ తో అందముగా ముస్తాబు చేశారు. భక్తులు వేచివుండేందుకు తాత్కాలికంగా భారీ షెడ్ ఏర్పాటుచేసారు.

**ఏర్పాట్లు పూర్తి:**

స్వామివారి వార్షిక తిరు కళ్యాణోత్సవాలకు సంబంధించి టిటిడి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయని ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు తెలిపారు. 9 నుండి 17వ తేదీ వరకు స్వామివారి ఉత్సవాలు నిర్వహిస్తామని చెబుతూ ఆదివారం రాత్రి ప్రత్యేక పూజా కార్యక్రమాలు అనంతరం అంకురార్పణతో వార్షిక కల్యాణోత్సవాలను అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఆదివారం రాత్రి నుంచి అన్ని దారులు స్వామివారి కొండ వైపే భక్తులు నడవడం మొదలుపెట్టారు గోవింద నామస్మరణతో మారుమోగుతుంది రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత సూచనల మేరకు టీటీడీ అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు దగ్గరుండి చేసిన ఏర్పాట్లు పైన భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు ఉత్సవాలు విజయవంతంగా జరిగేటట్లు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాస్ పర్యవేక్షణలో సీఐ కే. కుమార్ స్వామి ఆధ్వర్యంలో 350 మంది సిబ్బందితో బందోబస్తును ఏర్పాటు చేశారు. ఆలయానికి వెళ్లే అన్ని రహదారులు ప్రత్యేకమైన అవుట్ పోస్టు ఏర్పాటు చేసి ఎక్కడ వాహనాలు వెళ్ళకుండా చర్యలు చేపడుతున్నారు. జాతీయ రహదారి నుంచి కాలినడకనే స్వామివారి ఆలయానికి వెళ్ళేటట్లు దర్శించుకునేటట్లు భక్తులు సహకరించాలని కోరారు. వాహనాలకు సంబంధించిన ప్రత్యేకమైన పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. ఆలయమంతా రంగురంగుల పూల అలంకరణతో విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పటిష్టమైన క్యూలైన్లు ఏర్పాటు చేశారు. సీఐ కే కుమార్ స్వామి బందోబస్తు వివరాలను తీసుకున్న చర్యలను మంత్రికి వివరించారు ఉత్సవాల సందర్భంగా నక్కపల్లి ఉపమాక ప్రాంతంలో చేపట్టిన శానిటేషన్ పనులు చూసిన ఆమె ఎండిఓ దెందుకూరు సీతారామరాజు తో పాటు కార్యదర్శి జయప్రకాష్ మూర్తి పీవీపీ రాజశేఖర్ లతోపాటు శానిటేషన్ సిబ్బందిని అభినందించారు. ఆమెతోపాటు జనార్ధన్ ,టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ దేవస్థానం చైర్మన్లు కొప్పిశెట్టి బుజ్జి, కొండబాబు ,ఆకేటి గోవిందరావు, సిహెచ్ ఆర్ఎస్ఎన్ రాజు (పెంకుల రాజు), కొప్పిశెట్టి జగదీష్, కొత్త శ్రీనివాసరావు, సర్పంచ్ ప్రగడ వీరబాబు, తోలేటి శ్రీనివాసరావు, ఎండిఓ దెందుకూరి సీతారామరాజు, పంచాయతీ కార్యదర్శి జయప్రకాష్ తదితరులు ఉన్నారు.




# ఐబీపీ సెంచరీ క్లబ్ ఆవరణంలో మహిళా దినోత్సవ వేడుకలు

ప్రేమసమాజంతో కలసి ఎన్నెన్నో సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆగస్టు11, 1946లో శ్రీకాకుళంలో జన్మించిన డా.శశిప్రభ పాఠశాల విద్యను కాకినాడ, కడప లలో అభ్యసించారు. పాఠశాల స్థాయి నుండే ఆమె అత్యంత ప్రతిభావంతురాలైన విద్యార్థిగా వెలుగొందారు. ఆంధ్రా మెడికల్ కళాశాల విశాఖపట్నం నుండి ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు ఉత్తమ విద్యార్థిగా నాలుగు పతకాలను పొందారు. అంతేకాక ఆంధ్రా మెడికల్ కళాశాల నుండి అబ్స్టేట్రిక్స్ మరియు గైనకాలజీ లో డిప్లమా మరియు మాస్టర్స్ పొందటమే కాక డిజిఓ లో టాపర్గా మరొక పతకం కూడ అందుకున్నారు. అటుతర్వాత ఆంధ్రా మెడికల్ కళాశాల ప్రొఫెసర్ గాను, డిపార్టుమెంట్ అధిపతిగా, ప్రిన్సిపాల్ గా సేవలను అందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వైద్య విద్యా సంచాలకులుగాను పనిచేసారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కార్యనిర్వాహక మండలి సభ్యులు గాను ఆంధ్రా యూనివర్సిటీ సెనేట్ సభ్యులుగానును ఇలా ఎన్నో స్థాయిలలో ఉత్తమ పదవులను నిర్వహించాటమే కాక పలు స్వచ్ఛంద కార్యక్రమాలలో పాల్గొంటూ మహిళా అభ్యున్నతికి కృషి చేస్తున్నన ఉత్తమ స్త్రీ మూర్తి. ఆమె సేవలను గుర్తించిన రోటరీ క్లబ్ లేడీస్ వింగ్ " విశాఖ రత్న" పురస్కారంతో ఆమెను సత్కరించారు. మహిళా దినోత్సవం వేడుకలో భాగంగా జీ టీవీ స రే గా మ పా లిటిల్ చాంప్స్ విజేత ఈ టీవీ పాడుతాతీయగా సీజన్-24 మహాసంగ్రామంలో రూ.10 లక్షల నగదు బహుమతి గెలుచుకున్న బేబీ సాయి వేద వాగ్దేవి తమ మధురమైన పాటలతో ప్రేక్షకులను అలరించారు. మూడున్నర సంవత్సరాల వయసు నుండే సంగీత సాధన ఆరంభించిన వాగ్దేవి అతి పిన్న వయసులోనే అనేక పురస్కారాలను అందుకున్నాది. పలు వేడుకలలలో వేదికల పైన పాటలు పాడి ప్రసంసలు పొందుతున్నాది. ఈ వేడుకలలో ఐబిపి సెంచరీ క్లబ్ వారు సూపర్ బంపర్ తంబోలా నిర్వహించారు. చివరగా మహిళా దినోత్సవ వేడుకలు విజయవతంగా ముగిసినందుకు అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి క్లబ్ గౌరవ కార్యదర్శి ధన్యవాదాలు తెలియచేసారు.



పలాసలో వైభవ్ జ్యువెలర్స్
నూతన షో రూమ్ ఘనంగా ప్రారంభోత్సవ కార్యక్రమం

వివరాలు 6లో..



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
సోమవారం 10 మార్చి 2025



# రూ. 2 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**విశాఖపట్నం, మార్చి 9 ప్రభాతవార్త:**

జీవీఎంసీ 8వ వార్డు పరిధిలో రూ.2 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సాగర్ నగర్ లో శనివారం శంకుస్థాపన చేశారు. సాగర్ నగర్, సిరిగుడి నగర్, వివేకానంద నగర్, తారకరామ నగర్ లే అవుట్, హెచ్.బి. కాలనీ, పాత మధురవాడలలో తారు రోడ్లు, డ్రెయిన్ నిర్మాణాలకు ఈ నిధులు ఖర్చు చేయనున్నారని ఆయన తెలిపారు. మధురవాడ జోన్ పరిధిలోని 5, 6, 7, 8 వ వార్డుల్లో రూ.108 కోట్లతో అభివృద్ధి పనులను ప్రతిపాదించామని చెప్పారు. అనంతరం ఇటీవల జరిగిన బాస్కెట్ బాల్ పోటీల్లో పతకాలను గెలుచుకున్న సాగర్ నగర్ క్రీడాకారులను అభినందించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనక మహాలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతి రాజు, కార్పొరేటర్ నొడగల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దారులు వెంకన్న సన్నిధి వైపే..!

**నేడు స్వామి కళ్యాణం.. అంగరంగ వైభవంగా ఏర్పాట్లు... దగ్గరుండి పర్యవేక్షించిన రాష్ట్ర హోంమంత్రి "అనిత".. భారీ బందోబస్తు- ఆకట్టుకుంటున్న పువ్వుల అలంకరణ..**

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

ప్రాచీన పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకటేశ్వరస్వామి వార్షిక తిరు కల్యాణోత్సవాలు ఈనెల 9వ తేది నుంచి 17 వ తేది వరకు 9 రోజుల పాటు అంగరంగ వైభవంగా వేడుకలు జరగనున్నాయి. రాష్ట్రం నలుమూలల నుంచి స్వామి వారి కల్యాణం చూసేందుకు లక్షలాది మంది భక్తులు తరలిరానున్నారు. 10న సోమవారం అర్ధరాత్రి శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణం శాస్త్రయుక్తంగా అర్చక స్వాములు నిర్వహించనున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా టిటిడి అధికారులు చేపట్టిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఈ కళ్యాణోత్సవాలు విద్యావంతంపై మొదటి నుంచే ఏర్పాట్లపై దృష్టి పెట్టి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు ఆదివారం సాయంత్రం అంకురార్పణకు ముందు చివరగా ఏర్పాట్లపై పూర్తిస్థాయిలో పరిశీలించారు అటు పురోహితులతోని ఇటు ఆలయ అధికారులతో మాట్లాడారు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు చేరకుండా మరొకసారి ఏర్పాట్లపై పూర్తిస్థాయిలో సమీక్షించుకోవాలని ఆదేశించారు. ఆదివారం ఉదయం ఉపమాక వెంకన్న కల్యాణోత్సవాలకు శ్రీకారం చుడుతూ మాడ వీధుల్లో పెండ్లి కావిడి ఊరేగింపుతో అంకురార్పణ చేశారు. ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక తిరు కల్యాణోత్సవాలకు ఆలయ అర్చక బృందం శ్రీకారం చుట్టారు. కల్యాణోత్సవాల్లో భాగంగా భక్తులను స్వామి కల్యాణానికి అహ్వానం పలుకుతూ పురవీధుల్లో పెండ్లి కావడి ఉత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు, శేషాచార్యుల ఆధ్వర్యంలో ఉత్సవాన్ని నిర్వహించారు.

**ఉత్సవాల షెడ్యూల్:**

సోమవారం ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో మధ్యాహ్నం 11.45 నుండి 12.45 గంటల వరకు ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. రాత్రి తిరువీధిలో రథోత్సవం, ఆలయ కల్యాణ వేదిక వద్ద అంగరంగ వైభవంగా స్వామి కల్యాణమహోత్సవము జరుగుతుంది. 11న ఉదయం నుంచి సర్వ దర్శనాలు, రాత్రికి హంస వాహనంపై తిరువీధి సేవ, 12న రాత్రి ఆలయం వద్ద సదస్యం (పండిత సభ), తిరువీధి సేవ, 13న తోటోత్సవం. (సి. హెచ్. లక్ష్మీపురం) గ్రామ సమీపంలోని ఉత్సవమూర్తులను రాజాధిరాజ వాహనంలో తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. రాత్రి గజవాహనంపై తిరిగి సేవ 14 న (చక్రవారి స్నానం) రాజయ్యపేట సముద్రతీరానికి స్వామివారి ఉత్సవమూర్తులను రాజాధిరాజ వాహనంలోకి తీసుకువెళ్లి సముద్రంలో చక్ర వారి స్నాన మహోత్సవం నిర్వహిస్తారు.

మిగిలింది 6లో..







# కార్మికుల భద్రతతోనే స్వర్ణాంధ్రప్రదేశ్ కల సాకారం

**కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**

**ఘనంగా 54వ జాతీయ భద్రతా వారోత్సవాలు**



**అనకాపల్లి, మార్చి 09, ప్రభాత వార్త**

కార్మికుల భద్రతకు ప్రభుత్వమే కాదు యాజమాన్యం కూడా బాధ్యత వహించి వారికి కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ కార్మిక, కర్మాగార బాయిలర్, వైద్య భీమా సర్వీసుల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

తరువాయి 6లో..



**ఎమ్మెల్యేలను కలిసిన సింహాచల దేవస్థానం ఈవో**

మిగతా 6 లో..

# వింత.. విచిత్రం

**మూడు దూడలకు జన్మనిచ్చిన ఆవు**



తరువాయి 6లో..

**నీలమ్మ అమ్మవారి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ**

తరువాయి 6లో..





వివరాలు 6లో..

**పండుగ వాతావరణంలో జనసేన 'ఆవిర్భావ సభ'**

**ఎమ్మెల్యే సుందరపు**

**ప్రధాని మోదీకి కృతజ్ఞతగా 1000 బైకులతో 14న భారీ ర్యాలీ**



**విశాఖ అంటే నాకు ఇష్టం**

**విశాఖ వాసుల ప్రేమ మర్చిపోలేను**

**బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ లో మిల్క్ బ్యూటీ తమన్నా కామెంట్స్**

వివరాలు 8లో..




**' భాషే రమ్యం సేవే గమ్యం' అనే నినాదంతో సేవా కార్యక్రమాలు**

- వార్త 6లో..



**మే 11, 12, 13 తేదీల్లో**

**పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి**

# రాష్ట్రస్థాయి జాతర మహోత్సవాలు

ఆలయ కమిటీ చైర్మన్, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు సమక్షంలో జాతర తేదీలు ఖరారు.

ఆలయ కమిటీ ఆద్వర్యంలో ఉత్సవాలు నిర్వహణ:

వివరాలు 10లో..



**ఆర్.ఐ.ఎన్.ఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్)గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సలీం పురుషోత్తమన్**

మిగతా 8 లో..



# ఒకే వేదికపై 216 సామూహిక ఉపనయనాలు

వివరాలు 6లో..



**ఐబీపీ సెంచరీ క్లబ్ ఆవరణంలో**

# మహిళా దినోత్సవ వేడుకలు

**విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐబీపీ సెంచరీ క్లబ్ ప్రాంగణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ వహించి వైద్య రంగంలో విశేష కృషి చేసిన ప్రతిభావంతురాలైన ప్రసూతి డాక్టరుగా పేరుగాంచిన డాక్టర్ శశిప్రభను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మహిళా సమాజం కోసం చేసిన పలు కార్యక్రమాలను తలచుకిని ప్రశంసించారు.

లాభాపేక్ష లేని స్వచ్ఛంద సంస్థ

మిగిలింది 6లో..



**'గీతం' వేదికగా 12 నుంచి నేషనల్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ 2025**

వివరాలు 6లో..

# విశాఖ అంటే నాకు ఇష్టం

## విశాఖ వాసుల ప్రేమ మర్చిపోలేను

## బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ లో మిల్క్ బ్యూటీ తమన్నా కామెంట్స్

**విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త:-**

ప్రముఖ డిజైనర్ అక్షత్ బన్సాల్, ప్రముఖ బాలీవుడ్ నటి నటి తమన్నా భాటియా, రిత్విజ్ లతో బ్లెండర్స్ ప్రైడ్ ఆధ్వర్యంలో ఫ్యాషన్ టూర్ పేరుతో నగరంలోని రాడిసన్ బ్లూ రిసార్ట్స్ లో నిర్వహించిన సంగీత కార్యక్రమం విశేషంగా అలరించింది. 'ది వన్ అండ్ ఓన్లీ' పేరుతో బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ యువతను ఆకట్టుకుంది. అక్షత్ బన్సాల్ రూపొందించిన విభిన్న ఫ్యాషన్ దుస్తులు ధరించిన మోడల్స్ రాంప్ వాక్ చేసి ఫ్యాషన్ షోలో ప్రదర్శించారు. తమన్నా భాటియా ప్రత్యేక ఆకర్షణగా ర్యాంపు వాక్ తో ఆహుతులను ఆకట్టుకున్నారు. రిత్విజ్ అండ్ టీం అందించిన మ్యూజిక్ కి యువత డ్యాన్సులు చేస్తూ మైమరిచిపోయారు. నల్లటి మోడ్రన్ డ్రెస్ లో ర్యాంప్ పై మిల్క్ బ్యూటీ వాక్ చేయడంతో సందర్శకులు ఫిదా అయిపోయారు. ఇతర మోడల్స్ కూడా ఆధు నిక దుస్తుల్లో ర్యాంప్ పై సందడి చేశారు. ఈ ఫ్యాషన్ షోను చూసేందుకు భారీ సంఖ్యలో సందర్శకులు తరలివచ్చారు.

ఈ సందర్భంగా తమన్నా మీడియాతో మాట్లాడుతూ వైజాగ్ అంటే తనకు చాలా ఇష్టమని అన్నారు. విశాఖలో జరిగిన అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నానని, కానీ ఇటువంటి ఫ్యాషన్ షోలో వాక్ చేయడం ఇదే తొలిసారి అని చెప్పారు. ర్యాంప్పై వాక్ చేస్తున్న సమయంలో ప్రేక్షకులందరూ హార్ట్ సింబల్ చూపిస్తుంటే.. ఆనందంతో నా హార్ట్ బీట్ పెరిగిందన్నారు. సినిమాలపై స్పందిస్తూ.. ఈ మధ్య కాలం లో రీ రిలీజ్ ట్రెండ్ నడుస్తోందన్నారు. తను నటించిన ఆవారా సినిమా రీ రిలీజ్ అయి మంచి కలెక్షన్లు రాబట్టిందని సంతోషం వ్యక్తం చేశారు. త్వరలో హ్యాపీడేస్ సినిమాను కూడా రీ రిలీజ్ చేసే అవకాశముందన్నారు. ఈ సినిమా ఈ మధ్యే చేసినట్లు అనిపిస్తోందన్నారు. హర్రర్ జోనర్ లో మంచి స్క్రిప్ట్ వస్తే చేయడానికి సిద్ధం ఉన్నట్లు చెప్పారు.

### జేసిఐ మధురవాడ మాగ్నెట్స్ ఆధ్వర్యంలో

## రక్తదాన దంత వైద్య శిబిరాలు



**విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త:**

ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్లేనని జెసిఐ మధురవాడ మాగ్నెట్స్ ప్రెసిడెంట్ వి రమ్య అన్నారు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మధురవాడ మ్యాగ్నెట్ సభ్యులు శనివారం మాధవధార కే ఫోర్ రెస్టారెంట్ నందు రక్తదాన శిబిరంతోపాటు దంతా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోన్ జెడ్ విపి చైతన్య వసంతవాడ జోన్ మేనేజ్మెంట్ మణికంఠ జోన్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ హరికృష్ణ జేఐసి చైర్మన్ వినీత్ గారు హాజరయ్యారు మధురవాడ మాగ్నెట్స్ ప్రెసిడెంట్ రమ్య మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా రక్తదానం ఉన్నతమైనదని అభిప్రాయపడ్డారు రక్తదానం ఆపదలో ఉన్న బాధితులకు ప్రాణదాతలతో సమానమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మరికొందరు సభ్యులు పాల్గొన్నారు జెసి రాధాకృష్ణ జేసీ నవీన్ జెసి అనిత జేసి సుధాకర్ జేసీ వెంకటేష్ జేసీ శ్రీనివాస్ కళ్యాణ్ జెసి మూర్తి ఉత్సాహంగా పాల్గొన్నారు ఇలాంటి పలు కార్యక్రమాలతో జెసిఐ ముందుకు కొనసాగుతుంది పేర్కొన్నారు

### ప్రమాద బాధిత కుటుంబానికి

## సిఎం సహాయనిధి చెక్కు అందజేత



**ఆనందపురం, మార్చి 9, ప్రభాతవార్త:**

కుల వృత్తి చేస్తుండగా ప్రమాదానికి గురైన గీత కార్మిక కుటుంభానికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కుని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదివారం అందజేశారు. అనందపురానికి చెందిన చెట్టి ఎర్రి నాయుడు అనే పేద గీత కార్మికుడు గతేడాది అక్టోబరు 10 న చెట్టు కొడుతుండగా ప్రమాదవశాత్తూ చెట్టు పై నుంచి కింద పడడంతో కాలు, చేతులు, నుదుటకు బలమైన గాయాలై ఎముకులు విరిగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకొని వెళ్లగా ఆయన వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1,65, 578 లను మంజూరు చేయించారు. ఈ మేరకు చెట్టి ఎర్రి నాయుడు భార్య సంతోష్ కు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ యాత సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు అంగటి రాము, నాయకులు సినగం పెద్ద రామారావు, మీసాల సత్యనారాయణ కొట్యాడ లక్ష్మణ మూర్తి, కుప్ప పోతయ్య, చుక్క రాము, కుప్ప బంగారయ్య పాల్గొన్నారు.

### ఉగాది పండుగకు సాంప్రదాయ వస్త్రాలను

## ప్రదర్శిస్తున్న ఎక్స్ పో



**విశాఖపట్నం 9 మార్చి 2025 :**

ఈ ఉగాది పండుగను పురస్కరించుకుని విస్తృత శ్రేణిలో సాంప్రదాయ వస్త్రాల ప్రదర్శనను స్థానిక వాల్తేరు మెయిన్ రోడ్ లోని హెూటల్ గ్రీన్ పార్కు నందు నిర్వహిస్తున్నారు. ఈ హ్యాండ్ టు హ్యాండ్ ఎగ్జిబిషన్ %ి% సేల్ ఎక్స్ పో 8వ తేదీ మార్చి నుండి 12వ తేదీ మార్చి వరకు 5 రోజులుపాటు ఉంటుందని నిర్వాహకులు చెపుతున్నారు. సంప్రదాయాలకు విలువనిచ్చే కొత్త సంవత్సరాది ఉగాది పండుగకు అన్ని రకాల సాంప్రదాయ దుస్తులను మరియు ఫ్యాషన్ వస్త్రాలను ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంచారు. ఈ ప్రదర్శనలో వస్త్రాలతో పాటు అనేక రకాల ఉపకరణాలు లభిస్తాయి. ఆకర్షణీయమైన విభిన్న రంగులు మరియు డిజైన్స్ లో దుస్తులు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. ఉగాది మరియు వివాహాల కాలం కావటం వలన అందుకు అవసరమైన పట్టుచీరలు, కాటన్ వస్త్రాలు, సల్వార్ లు, టాప్స్ వంటి వాటితో సహా అనేక రకాల సంప్రదాయ వస్త్రాలు ప్రదర్శనలో ఉంచారు. ఈ ఎగ్జిబిషన్ నందు పోచంపల్లి మరియు కలంకారి చీరలు, సాంప్రదాయ కోల్కతా %ి% భాగల్పురి ప్రింట్లు, లక్నో చికాన్ వర్క్ చీరలు బనారస్ పట్టు చీరలు మాత్రమే కాక మగ్గాల పైన నేసిన, రంగులు వేసిన, ముద్రించిన, ఎంబ్రాయిడరీ చేసిన విశిష్టమైన వస్త్రాలు అన్నీ ఒకేచోట అందుబాటులో ఉన్నాయి. అంతేకాక రేషం పల్లుతో నేసిన మట్కా సిల్క్ చీరలు పశ్చిమ బెంగాల్ వారి కళాత్మకను ప్రతిబింబిస్తాయి. మధ్యప్రదేశ్ వారి స్టాల్ నందు పాట్లీ పల్లు మరియు కలంకారి ప్రింట్ తో మల్బరీ సిల్క్ మరియు చందేరీ చీరలు విభిన్న అభిరుచులు కల వారికి తప్పక నచ్చుతాయి. ఇంకనూ సంప్రదాయతను ఇష్టడేవారి కోసం పోచంపల్లి, వేంకటగిరి, ఉప్పాడ ప్పట్టు చీరలు కాటన్ చీరలు, అలాగే బంగారం మరియు వెండి తో తయారైన కాంచీపురం పట్టు చీరలు ఈ ప్రదర్శనలో లభిస్తాయి. ఈ ఎగ్జిబిషన్ అనేక రకాల దుపట్టాలు, సల్వార్ మెటీరియల్స్ తోపాటు జైపూర్ కుర్తీలు, రాజస్థాన్ వారి కోటా డోరియా, బనారస్ జమ్దానీ, జమావర్, ఉత్తరప్రదేశ్ చికాన్ చీరలు ఎన్నెన్నో అందిస్తుంది. ఈ ఎగ్జిబిషన్ చీరలు మాత్రమే కాక బెడ్స్ప్రెడ్లను మరియు రాజస్థాన్ వారి పలు రంగుల తలపాగాలను ప్రదర్శిస్తుంది. మగ వారి కోసం కాటన్ షర్టులు కూడ లభిస్తాయి. ఈ ప్రదర్శన మరియు అమ్మకాలు హెూటల్ గ్రీన్ పార్క్, వాల్తేరు మెయిన్ రోడ్, విశాఖపట్నం వద్ద మార్చి 8 నుండి 12 మార్చి 2025 వరకు ఉ.గం.11 నుంచి రా.గం. 8. 30 వరకు ఉంటుంది. అన్నిరకాల డెబిట్ %ి% క్రెడిట్ కార్డ్లు స్వీకరిస్తారు.

## 10వ వార్డులో మహిళలకు చీరలు పంపిణీ



**ఆరిలోవ, మార్చి 9, ప్రభాతవార్త**

తూర్పు నియోజకవర్గం పరిధిలోగల పదో వార్డు రవీందర్ నగర్లో ఆదివారం టిడిపి పార్లమెంటరీ బీసీ అధికార ప్రతినిధి బలగ సుధాకర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మహిళలకు చీరల పంపిణీ చేసినంతరం పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు మామిడి మోహన్, ప్రధాన కార్యదర్శి కేత సత్యనారాయణ, జిల్లా కమిటీ కొండమ్మ, తులసి పార్వతి, కళావతి, సంధ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాసాలమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవం



**గాజువాక,మార్చి 09,ప్రభాతవార్త:**

జీవీఎంసీ 86 వ వార్డు పరిధిలో గల రాసాలమ్మ కాలనీలో రాసాలమ్మ అమ్మవారి ఆలయ 13వ వార్షికోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 87వ వార్డు వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బోండా గోవిందరాజులు, ముద్దపు మురళీమోహన్, మల్ల సూరిబాబు, బండారు గణేష్, ఆలయ కమిటీ సభ్యులు మమ్మి అప్పలనాయుడు, కారు నాయుడు, మేస్త్రి సుబ్బయ్య, రాసాలమ్మ కాలనీ ప్రెసిడెంట్ టీవీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు చీరలు పంపిణీ



**గాజువాక,మార్చి 09,ప్రభాతవార్త:**

మహిళా దినోత్సవం సందర్భంగా 74 వ వార్డు దయాల్ నగర్ క్వారీ రోడ్డు లో ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ స్వర్ణ నూకాంబిక ఆలయంలో మహిళా కమిటీ లో ఉంటున్నటువంటి మహిళలందరికీ 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీ రెడ్డి చీరలు పంపిణీ చేశారు. వంశి రెడ్డి మాట్లాడుతూ ఈ స్వర్ణ నూకాంబిక ఆశీస్సులు ఈ మహిళలందరి పైన ఈ గ్రామస్తులు పైన గాజువాక నియోజవర్గం ప్రజలందరి పైన ఉండాలని ఆయురారోగ్యాలతో ప్రజలందరూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో క్వారీ రోడ్డు స్వర్ణ నూకంబిక మహిళా కమిటీ గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## డిజైర్ సొసైటీకి ఆర్థిక చేయూత




**గాజువాక,మార్చి 09,ప్రభాతవార్త:**

గాజువాక అఫీషియల్ కోలనీ డిజైర్ సొసైటీ లో ఉన్న హెచ్.ఐవి బాదిత పిల్లలకు శ్రీ బొత్స ఉమా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిజెపి నాయకులు బొత్స దిలీప్ ఆద్వర్యంలో ఆదివారం సేవా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొన్నారు. డిజైర్ సొసైటీ పిల్లలకు పౌష్టికాహారం కిట్లు,5 వేల రూపాయల చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ బొత్స ఉమా జ్ఞాపకార్థం ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రతి నెల పేదలకు అవసరమైన పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం. కార్యక్రమంలో బొత్స జగదీష్, దామోదరరావు, బాలరాజు,మోహనరావు, తారకేశ్వరరావు, తిరునంధరావు, హరిప్రసాద్, జోగారావు, మోహన రావు, నాగబూషన్,గులాబ్ తదితరులు పాల్గొన్నారు.

### సోమవారం జివిఎంసిలో

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి.**

**జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్**

**విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త:**



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 మార్చి 10వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి,జివిఎంసి ఇన్చార్జి కమిషనర్ ఎమ్ ఎన్ హరేంధిర ప్రసాద్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. కావున,నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు మార్చి 10 వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు వారు తెలియచేశారు.

### అంకురార్పణతో ప్రారంభమైన

## అనంతపద్మనాభస్వామి కళ్యాణోత్సవాలు





**పద్మనాభం,మార్చి 9, ప్రభాతవార్త :**



పద్మనాభం పుణ్యక్షేత్రంలో వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి కల్యాణోత్సవాలు ఆదివారం రాత్రి నిర్వహించిన అంకురార్పణతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చక్రపెరుమాళ్ల స్వామిని కుంతీమాధవస్వామి ఆలయం నుండి పల్లకీలో సన్నాయి మేళాలు, మంగళ వాయిద్యాలతో అర్చకులు,భక్తులు తీసుకెళ్లి పూర్వం నుండి వస్తున్న సాంప్రదాయ ప్రకారం గ్రామంలో ఉన్న సంతదెప్పి వద్ద వేంచేయించారు. అనంతరం ఆలయ అర్చకులు సీతారామాంజనేయస్వామి అర్చక బృందం అక్కడ ముందుగా విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, భూసుద్ధి పూజలు చేసారు.అనంతరం మేధినీదేవి పూజ చేసి అక్కడ సేకరించిన పుట్టమన్నును ఆలయానికి తీసుకొచ్చి అంకురాలలో వేసారు. అలాగే యాగశాలలో నవగ్రహపూజ చేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణరావు, సన్యాసిరావు, పైడిరాజు, సన్నిబాబు,భక్తులు పాల్గొన్నారు.

## ఆర్.ఐ.ఎన్.ఎల్ డైరెక్టర్ (ఆపరేషన్స్)గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సలీం జి పురుషోత్తమన్

**విశాఖపట్నం, మార్చి 9, ప్రభాతవార్త:**

ఆర్.ఐ.ఎన్. ఎల్ డైరెక్టర్(ఆపరేషన్స్)గా డాక్టర్ సలీం జి.పురుషోత్తమన్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. మెకానికల్ ఇంజనీర్ అయిన డాక్టర్ సలీం జి పురుషోత్తమన్ 2024లో మలేషియాలోని లింకన్ యూనివర్సిటీ కళాశాల నుండి డాక్టరేట్ కూడా పొందారు. 1988లో బొకారోలోని సెయిల్ లో మేనేజ్మెంట్ ట్రైనీ (టెక్నికల్)గా తన కెరీర్ను ప్రారంభించి, 1996లో ఆర్ ఐ ఎన్ ఎల్ లో (విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ) చేరే వరకు థర్మల్ పవర్ ప్లాంట్ రంగంలో పనిచేశారు. ఆర్ ఐ ఎన్ ఎల్ (విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ) లో , అధిక విలువ కలిగిన రష్యన్ బాయిలర్లు, టర్బైన్ల విడిభాగాలను దిగుమతి ప్రత్యామ్నాయం చేయడంలో ఆయన గణనీయమైన కృషి చేశారు. డాక్టర్ సలీం ఇండో-జపనీస్ సహకారంతో న్యూ ఎనర్జీ %ి% ఇండస్ట్రియల్ టెక్నాలజీ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్, జపాన్ ప్లాంట్ కోర్ టీమ్లో సభ్యుడుగా విశేషంగా పనిచేశారు. అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకు డాక్టర్ సలీం జి పురుషోత్తమన్ కు ఆర్ ఐ ఎన్ ఎల్ యాజమాన్యం ప్రతిష్టాత్మక జవహర్ లాల్ నెహ్రూ అవార్డును కూడా ప్రదానం చేసింది. సర్టిఫైడ్ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ఎనర్జీ మేనేజర్ గా, ఆర్.ఐ.ఎన్.ఎల్. ఐఎస్ఓ 50001 సర్టిఫికేషన్ పొందడంలో ఆయన గణనీయంగా దోహదపడ్డారు. తరువాత, డాక్టర్ సలీం జి పురుషోత్తమన్ 2018 సంవత్సరంలో బ్రైత్ వైట్ %ి% కంపెనీ లిమిటెడ్ లో డైరెక్టర్ (ప్రొడక్షన్) గా చేరారు. బ్రైత్ వైట్ %ి% కంపెనీ లిమిటెడ్ లో డైరెక్టర్ (ప్రొడక్షన్) గా తన పదవీకాలంలో, ఆటోమేషన్ చొరవలను, బా ప్రధాన నవీకరణలు అమలు చేయడం ద్వారా, అలాగే అనేక కొత్త చర్యలు వైవిధ్యపరచడం ద్వారా డాక్టర్ సలీం జి పురుషోత్తమన్ బీసీఎల్ వృద్ధిలో కీలక పాత్ర పోషించారు, బీసీఎల్ లో తన పదవీకాలంలో, ఆయన ఒక సంవత్సరం పాటు డైరెక్టర్ (ఫైనాన్స్) గా బాధ్యతలు స్వీకరించారు. మూడు నెలల పాటు సీఎండీగా గా కూడా వ్యవహరించారు. బీసీఎల్ లో డాక్టర్ సలీం జి పురుషోత్తమన్ పదవీకాలంలో ఉత్పాదకత 200% కంటే ఎక్కువ పెరిగింది.

# కళ్యాణ ద్విముఖ వినాయక ఆలయంలో 10వ తరగతి విద్యార్థులు ప్రత్యేక పూజలు





ఎలమంచిలి, మార్చ్09, ప్రభాత వార్త:

రాంబిల్లి మండలం పంచదార్ల ధర్మ లింగేశ్వర స్వామి ఆలయ సమీపంలో గల శ్రీ కళ్యాణ ద్విముఖ వినాయక స్వామి ఆలయంలో బీసీటీ భగవత్ భక్తి ప్రచార ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఎలమంచిలి, రాంబిల్లి, అచ్యుతాపురం మండలాల్లో గల 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ప్రత్యేక పూజలు, విజయ హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 518 మంది విద్యార్థులు పాల్గొనగా, వేద పండితులు ప్రసాద్, బీవీ రమణ, నారాయణ శర్మ, లు విద్యార్థులచే ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్ నాయుడు, కమ్యూనిటీ ఆర్గనైజర్ లు ఎస్వీ రమణ, పి ఎ నాయుడు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## 11న భూ నిర్వాసితుల వద్దకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి.!



(నక్కపల్లి, ప్రభాతవార్త)

ఈనెల 11 న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనువాసరావు నక్కపల్లి మండలం లో వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ ఏర్పాటు కొరకు భూములు సేకరించిన గ్రామాలలో పర్యటిస్తారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజు చెప్పారు . వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం ప్యాకేజీ, సాగు భూములకు, చెట్లు కు పరిహారం చెల్లించాల్సి ఉంది అయినా ప్రభుత్వం అవేమి పట్టించుకోకుండా పనులు చేపడుతున్నారని ఈ విషయాన్ని తెలుసుకున్న ఆయన రైతులతో నేరుగా మాట్లాడేందుకు వస్తున్నట్లు తెలిపారు. బల్క్ డ్రగ్స్ ఏర్పాటు ను అందరూ వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో రాజయ్య పేట లో సభలో మాట్లాడుతారని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో , మండల కార్యదర్శి ఎం.రాజేష్, రాజయ్య పేట శాఖా కార్యదర్శి ఎం.మహేష్ బాబు,కె.కాశీరావు,జీ..సోమేశ్వరరావు,సి.హెచ్ కాశీ,బి.నూకరాజు ,పి.రమణ,బి.అప్పలరాజు,వి.అప్పారావు, తాతాజీ తదితరులు ఉన్నారు .

## ఘనంగా శ్రీ నూకాంబిక అమ్మవారి విగ్రహ ప్రతిష్ట



ఎలమంచిలి, మార్చ్ 09, ప్రభాతవార్త :



మున్సిపాలిటీ పరిధిలోని తెరువుపల్లి గ్రామంలో శ్రీ నూకాంబిక అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తుల సమక్షంలో వేదమంత్రోచారణల మధ్య ఆలయ పరిసరాలు పవిత్ర వాతావరణంతో నిండిపోయాయి. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కన్వీనర్ సుందరపు వెంకట సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ, ఆధ్యాత్మికత మన సంస్కృతికి మార్గదర్శకం అని పేర్కొన్నారు. భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టేలా దేవాలయాలను అభివృద్ధి చేయడం, గ్రామ ప్రజల అభివృద్ధికి సహకరించడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బి జయరాం, కొండలరావు,జనసేనపార్టీ టౌన్ పార్టీ అధ్యక్షుడు బోద్దపు శ్రీనివాసరావు, సర్పంచ్ ఇత్తంశెట్టి నాయుడు, మాజీ సర్పంచ్ లవుడు లోవరాజు,పల్లా సత్యనారాయణ ,ఊటా సతీష్ , రమేష్ నాయుడు,గుర్రాల శేఖర్ , గ్రామ పెద్దలు, భక్తులు, జనసేన నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్టతో గ్రామానికి శోభ పెరిగిందని భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా సీతారాముల ఆలయ ప్రారంభోత్సవం..



ఎలమంచిలి, మార్చ్ 09, ప్రభాతవార్త,

: రాంబిల్లి మండలం గోవిందపాలెం గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయ ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎంపీ సీఎం రమేష్‌ను కలిసిన కూటమి నాయకులు



( నక్కపల్లి, ప్రభాతవార్త )

అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు కేంద్ర రైల్వే బోర్డు చైర్మన్ సీఎం రమేష్ ను మర్యాదపూర్వకంగా అనకాపల్లి క్యాంప్ కార్యాలయంలో కూటమి నాయకులు కలిశారు ఈ సందర్భంగా ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవాలకు రావాలని కోరారు. కలసిన వారిలో మీగడ సత్యనారాయణమూర్తి, కర్రీ వెంకట సత్యనారాయణమూర్తి, (కె.వి ),వెదుళ్ళ పాలెం బాబ్జి లు ఉన్నారు.

# నియోజకవర్గ ప్రజల సంక్షేమాభివృద్ధే నా ధ్యేయం

మడుతూరు గ్రామంలో ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..






ఎలమంచిలి, మార్చు 0 9 ,ప్రభాతవార్త:

అచ్చుతాపురం మండలం మడుతూరు గ్రామంలో ఆదివారం శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ మడుతూరు గ్రామంలో పది సంవత్సరాలుగా మంచినీరు పూర్తిగా తాగడానికి పనికిరాని విధంగా ఉన్న సంగతి మీ అందరికీ విదితమే ప్రస్తుతం గ్రామంలో మంచినీరు టిడిఎస్ 1200 పైగా ఉంది ఈ మడుతురు గ్రామంలో ఇప్పటికే తాగునీటి జలాలు పూర్తిగా అడుగంటిపోయాయి గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా నీటి వనరులు కాపాడుకోవాల్సిన అవసరం ఉంది అని,మీ గ్రామాన్ని ఈ ఐదు సంవత్సరాలలో మరింత అభివృద్ధి చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను ఆయన అన్నారు . 10 లక్షల రూపాయలు వేయడంతో ఈ ఆర్వో వాటర్ ప్లాంట్ అందించిన భార్గవి అమోనియా యాజమాన్యం మేనేజింగ్ డైరెక్టర్ ఎం కొండల రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి మోటూరు శ్రీవేణి ,అచ్చుతాపురం మండల మాజీ ఎంపీపీ రాజన్ రమేష్ కుమార్ మాజీ జెడ్పిటిసి సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు జనసేన పార్టీ నాయకులు ద్వారపురెడ్డి బాబ్జి సర్పంచులు నానాజీ రామకృష్ణ ,సూర్య ప్రకాష్, మడుతూరు గ్రామ పాల సంఘం అధ్యక్షులు ఆనందరావు, నాగు ,శెట్టి ఈశ్వర రావు, పెంటపాటి సోమరాజు నంబూరు శ్రీనివాసరావు నాయకులు సుంకర శ్రీనివాసరావు నీరుకొండ సంతోష్ బలిరెడ్డి శ్రీను సూరిబాబు నారాయణరావు నూకరాజు సన్యాసినాయుడు శనివాడ రాంబాబు శనివాడ సత్య రావు శనివాడ వెంకటరమణ అధిక సంఖ్యలో గ్రామస్తులు జనసైనికులు కూటమి నాయకులు పాల్గొన్నారు

## శానిటేషన్ సిబ్బందికి అభినందనలు..!



(నక్కపల్లి, ప్రభాతవార్త)



శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత సూచనలు అనుసరించి డిపిఓ శిరీష రాణి, డి ఎల్ పి ఓ మూర్తి పర్యవేక్షణలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అటు నక్కపల్లి ఇటు ఉపమాక ప్రాంతాల్లో చేపట్టిన శానిటేషన్ పనులు పట్ల గ్రామస్తులు భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఆలయ నిర్వహణతో పాటు టీటీడీ అధికారులు వారి చేపట్టిన పనులు పట్ల సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు కార్యదర్శి సిహెచ్ జయప్రకాష్, నక్కపల్లి కార్యదర్శి మూర్తి, తోపాటు కార్యదర్శి పీవీపీ రాజశేఖర్ లను అభినందించారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, ఎప్పటికప్పుడు సూచన లు ఇస్తూ తదితన పనులు చేపట్టడం అభినందనీయమని టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,మాజీ చైర్మన్ బుజ్జి ,కొండబాబు లతోపాటు సర్పంచ్ ప్రగడ వీరబాబులు ఆనందం వ్యక్తం చేశారు.

## జీతాల కోసం యోగా టీచర్లు వినతి



(నక్కపల్లి ,ప్రభాతవార్త)

ఆయుష్ లో పనిచేసే యోగా టీచర్లు కు ఉద్యోగ భద్రత కల్పించాలని, జీతాలు పెంచాలని హెూం మంత్రి వంగలపూడి అనిత కి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించన మంత్రి టెన్త్ ,ఇంటర్ , డిగ్రీ విద్యార్థులు పరీక్షలు ఫెయిలవుతున్నారని వత్తడి తట్టుకోలేక, ఆత్మహత్య లకు పాల్పడుతున్నారు. పిల్లలు మృదంగం ఒత్తిడిని అధిగమించే విధంగా ప్రణాయామం, ధ్యానం, యోగాసనాలు ఉపయోగపడతాయని, అందుచేత యోగా టీచర్లకు పని గంటలు పెంచి, జీతాలు పెంచాలని వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రి యోగా ఇన్స్ట్రక్టర్ దవరసింగి రాంబాబు మంత్రి కి వినతి పత్రం అందజేశారు.

## అమ్మవారిని దర్శించుకున్న కార్మిక శాఖ మంత్రి సుభాష్



అనకాపల్లి, మార్చి 9, ప్రభాత వార్త :

ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు గవరపాలెం లో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారిని ఆదివారం రాష్ట్ర కార్మిక శాఖ, పరిశ్రమలు శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఆయనకు దేవాదాయ శాఖ ఉప కమిషనర్, ఆలయ ఈవో ఎన్ సుజాత ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయములో ఆయనకు ప్రత్యేక పూజలు చేసి ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని అందజేశారు. ఆయన వెంట రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.




## మనో వికాసంపై విద్యార్థులకు అవగాహన సదస్సు



అనకాపల్లి, మార్చి 9, ప్రభాత వార్త :

మనో వికాసం పై విద్యార్థులకు తిమ్మరాజు పేట గ్రామంలో ఆదివారం తోసా కమిటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. 8, 9, 10వ తరగతి విద్యార్థులకు "మనోవికాస విజ్ఞానము ", "పరీక్షలకు ఏ విధంగా సిద్ధం కావాలి", "మానసిక ఒత్తిడి"ని ఏ విధంగా తగ్గించుకోవాలి, అనే విషయాలు మీద, ప్రముఖ ఎడ్యుకేషనల్ సైకాలజిస్ట్ జె ఎస్ వి రావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ స్కూలు పిల్లలతో పాటుగా, ప్రైవేటు స్కూల్లో చదివేటువంటి పిల్లలకు కూడా ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం అప్పారావు, అలాగే సోషల్ అసిస్టెంట్ ఉమామహేశ్వరరావు, తోసా కమిటీ సభ్యులు హాజరయ్యారు.

## కార్మిక శ్రేయస్సుకు కట్టుబడి ఉన్నాం : కార్మిక శాఖ మంత్రి సుభాష్

పట్టణంలో కార్మికులతో భారీ ర్యాలీ...




అనకాపల్లి, మార్చి 9, ప్రభాత వార్త :

కార్మిక శ్రేయస్సుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. పట్టణంలో కార్మికులతో ఏర్పాటు చేసిన ర్యాలీ ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడారు. అనంతరం మునగపాక మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ గజమాలతో సన్మానించారు. అలాగే మండల జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి సాలువ కప్పి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి నియోజకవర్గ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జనపరెడ్డి నర్సింగరావు, దిన్ బాబు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు టెక్కిలి పరశురాం, శరగడం యోగి నాగేశ్వరరావు, జెకె బ్రదర్స్, సుందరపు ధనలక్ష్మి, పోలమరశెట్టి మురళి, ఆడారి గణేష్, ఇల్లా రాజు, ఎర్ర రాము, పి నాగు, గోసాల గోవిందు, ఆదినారాయణ, మొల్లేటి ఆనందం దొడ్డి రమేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన కంపాక్టర్ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..



ఎలమంచిలి, మార్చి 09, ప్రభాతవార్త:



పట్టణంలోని మున్సిపాలిటీ కి చెత్త తరలించడానికి నూతన కంప్యాక్టర్ వాహనాన్ని(7 క్యూబిక్ మీటర్ కెపాసిటీ ) ఆదివారం ఎమ్మెల్యే సందర్భంగా విజయకుమార్ ప్రారంభించారు. ఐ ఓ సి ఎల్ కంపెనీ సుమారు 29 లక్షల రూపాయలు వ్యయం గల ఈ నూతన కంపాక్టర్ వాహనాన్ని ఎలమంచిలి మున్సిపాలిటీకి అందించడం శుభ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమా కుమారి, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు, ఏఈ గణపతి సుబ్బారావు,మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగే శ్వరరావు, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కోటారు నరేష్, మున్సిపల్ కౌన్సిల్ మెంబర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని యువకుడు మృతి



కసింకోట, మార్చి 9, ప్రభాతవార్త

మండలంలోని బయ్యవరం వద్ద గల చేప బంకు వద్ద శనివారం రాత్రి 12:30 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని యువకుడు మృతి చెందినట్లు కసింకోట ఎస్సై కే లక్ష్మణరావు తెలిపారు. మృతుడు 30 నుండి 35 వయసు కలిగి ఉన్నాడని చెప్పారు. మృతుడి ఆచూకీ తెలిసినవారు కసింకోట పోలీసులకు సమాచారం అందివ్వాలని కోరారు. 9440796088, 77 80 62 0619 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## శ్రీ నూకాంబిక అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్..



ఎలమంచిలి ,మార్చ్ 09, ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలో తేరువుపల్లి గ్రామంలో శ్రీ నూకాంబిక అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ఆదివారం ఘనంగా నిర్వహించారు. నూకాంబిక అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ పప్పుల చలపతిరావు,ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

### ఆదివాసీ గిరిజన సంఘాన్ని విమర్శించే

# నైతిక హక్కు రాజబాబుకి లేదు

**లక్షల రూపాయలు దండుకున్న రాజబాబు: ఆదివాసీ గిరిజన సంఘం**



పాడేరు,మార్చ్9,ప్రభాతవార్త:

ఆదివాసీ హక్కులు,చట్టాలు పరిరక్షణకు అనునిత్యం కృషి చేస్తున్న ఆదివాసీ గిరిజన సంఘాన్ని విమర్శించే నైతికహక్కు మొట్టడం రాజబాబుకు లేదని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ ధర్మన్నపడాల్,పొద్దు బాలదేవ్, జిల్లా నాయకులు కొర్రా నర్సయ్య, చిట్టిబాబు, తీవ్రంగా విమర్శించారు.ఆదివాసి ఉద్యమాన్ని నిర్మించడంలోనూ, రక్షించడంలోనూ అగ్ర భాగంలో ఉన్న ఆదివాసీ గిరిజన సంఘం ఆదివాసీ ఉద్యమాన్ని జీర్ణించుకోలేని ఆదివాసి భారతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు చేసిన విమర్శలను ఆదివాసి గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తోందన్నారు. నాడు ప్రజా సంఘాలతో ఏర్పడిన ఆదివాసీ జేఏసీ ఉద్యమాన్ని బిజెపి పార్టీకి తాకట్టు పెట్టి డబ్బులు దండుకున్నాడని నేడు ఆదివాసీ ఉద్యమాన్ని భారతీయ ఆదివాసి పార్టీ కి తాకట్టు పెట్టి అరకు ఎంపీ టికెట్, లక్షలాది రూపాయల డబ్బులను తెచ్చుకొని సొంతనికి వాడుకున్నాడని రొబ్బి శంకర్రావుకి వ్యతిరేకం ఏర్పడిన ఆదివాసీ జె. ఏ.సి ఉద్యమాన్ని రొబ్బి శంకర్రావు కే తాకట్టు పెట్టిన రాజబాబు ఎంత సొమ్ము దండుకున్నాడో ఆదివాసీ సమాజానికి తెలిసిందే. అందుకే రొబ్బిశంకర్రావు నేడు ఏజెన్సీలో బలమైన వ్యక్తిగా అవతరించాడని అన్నారు. ఆదివాసీ గిరిజన సంఘం ఏ రాజకీయ పార్టీ కి అనుబంధం కాదాని, గిరిజన సంఘం లో ఏ పార్టీకి చెందిన వ్యక్తికైనా సభ్యత్వం ఇస్తామని అన్నారు. ఆదివాసీ గిరిజన సంఘం యొక్క నియమ నిబంధనలు తెలుసుకోకుండా చౌకబారు విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. భవిష్యత్ రాజబాబు వైఖరి మారకపోతే లీగల్ నోటీసులు పంపిస్తామని అన్నారు. చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ ఆదివాసీ ఉద్యమ సంఘాలపై విమర్శలను ఖండించాలని ఆదివాసీ ప్రజా సంఘాలకు ఆదివాసీ సమాజానికి విజ్ఞప్తి చేశారు.

## 'యువత పోరు" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి !



పాడేరు,మార్చ్9,ప్రభాతవార్త:

యువత పోరు" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాడేరు ఎమ్మెల్యే,వైసిపి జిల్లా అధ్యక్షులు మత్యరాస విశ్వేశ్వరరాజు,అరకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం పిలుపు నిచ్చారు.యువత పోరు" కార్యక్రమాన్ని సంబంధించిన పోస్టర్ ను పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యేలు విడుదల చేసారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేని పెస్టొలో చెప్పినా విధంగా విద్యార్థులకు పీజు రీయింబర్స్ మెంట్. వసతి దీవెన కింద ఇవ్వాల్సిన బకాయిలు.నిరుద్యోగ యువతకు 3000 భృతి చెల్లించాలని. కొత్త మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణ ప్రయత్నాలు ఉపాహరించుకోవాలని నిరసన గళం తెలుపడానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ప్రభుత్వం సర్కార్ పై నిరసన గళం తెలుపడానికి ఈ నెల 12 వ తేదీన తలపెట్టిన "యువత పోరు"లో విద్యార్థులు తల్లి తండ్రులు నిరుద్యోగులతో కలిసి ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కి వినతిపత్రంసమర్పించ నున్నారు. కావునా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విద్యార్థులు తల్లి తండ్రులు నిరుద్యోగులు హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యేలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు. జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొరా. జిల్లా మహిళా అధ్యక్షురాలు కురుస పార్వతమ్మ, వైస్ ఎంపీపీ కుంతూరు కనకలమ్మ.జి మాడుగుల వైస్ ఎంపీపీ కుడుముల సత్యనారాయణ.నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కిల్లో ఊర్వశి రాణి. మాజీ సర్పంచ్ శరభ సూర్యనారాయణ, పాంగి నాగరాజు.ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిల్లు కోటి బాబు. మాజీ %గూజా% చైర్మన్ లకే రామ సత్యవతి, పీసా కమిటీ ఉపాధ్యక్షులు బోనంగి రమణ.సీనియర్ నాయకురాలు లకే రత్నబాయి. తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జరిగిన ట్రైబల్ యూత్ పార్లమెంట్‌లో గిరిజన విద్య రంగ సమస్యలపైన ప్రస్థావించిన ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అంగనైని ఆనంద్



పాడేరు,మార్చ్9,ప్రభాతవార్త:

దేశ రాజధాని డిల్లీలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో ట్రైబల్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో కేంద్ర గిరిజన సంక్షేమ సహాయ శాఖ మంత్రి దుర్గదాస్ ఉకే పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన యూత్ పార్లమెంట్ లో దేశంలో గిరిజన విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపైన ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు అంగనైని ఆనంద్ యూత్ పార్లమెంట్లో మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా అంగనైని ఆనంద్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్నప్పటికి గిరిజన ప్రాంతంలో మాత్రం గిరిజనులు అక్షరాస్యత పరంగా మాత్రం ఆమడ దూరంలోనే ఉన్నారని, దీనికి ప్రధాన కారణం గిరిజన ప్రాంతాలలో సరైన పాఠశాలలు లేక, పాఠశాలలు ఉన్నపటికీ సరైన సదుపాయాలు లేక పాఠశాలలో పూర్తి స్థాయిలో బోధన సిబ్బంది లేకపోవడం వల్లనే అని, అలాగే గిరిజన ప్రాంతాలలో నాణ్యమైన విద్య అందడం లేదని,గిరిజన విద్యార్థులకు నాణ్యమైన అందినప్పుడే ఉన్నతమైన చదువు వైపు గిరిజన బాలలు ఆసక్తి చూగలరని,అలాగే అన్ని రంగాలలో రానించగలరని ట్రైబల్ యూత్ పార్లమెంట్ లో వారు అన్నారు.అనంతరం కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ సహాయ మంత్రి దుర్గదాస్ ఉకే కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న పలు సమస్యలను అయన దృష్టికి తీసుకెళ్లినట్టు దానికి మంత్రి సానుకూలంగా స్పందించి తప్పకుండ ఆంధ్రప్రదేశ్ ఉన్న గిరిజన ప్రాంతాలలో పర్యటన చేస్తానని తెలిపారని అంగనైని ఆనంద్ తెలిపారు.

## మహిళా వార్డు మెంబరుకు సన్మానం



రాజవొమ్మంగి, మార్చి 09, ప్రభాత వార్త

చికిలింత పంచాయితీ కొండ లింగం పర్తి గ్రామానికి చెందిన దబ్బా సునీతను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సచివాలయం లో కార్యదర్శి కోనేటి రాంబాబు, మహిళకు శాలువాను కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. వార్డు మెంబర్ గా కాకుండా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను సునీత చేస్తూ గ్రామాన్ని ఆదర్శంగా తయారు కావడానికి కృషి చేస్తున్నారని రాంబాబు తెలిపారు. మహిళా సంఘ సభ్యులు, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు

## అప్పులు భాద తాళ లేక పురుగులు మందు తాగి గిరిజన రైతు మృతి



రాజవొమ్మంగి, మార్చి 09, ప్రభాత వార్త

వ్యవసాయ సాగులో చేసిన అప్పులు తాళలేక లాగరాయి గ్రామానికి చెందిన గిరిజన రైతు పోతుబంద సత్యనారాయణ అనే గిరిజన రైతు పురుగుల మందు తాగి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతూ ఎనిమిదో తేదీన మరణించినట్లు రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ రమణ తెలిపారు. మృతిని భార్య ఇచ్చిన పిర్యాదుపై బి. ఎన్. ఎస్. సెక్షన్ 194 క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆదివారం కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వీఆర్వో సంపతి నాగేశ్వరరావు, కుటుంబీ కులు సమక్షంలో శవ పంచనామా, పోస్ట మార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించడం జరిగిందని రమణ వెల్లడించారు. రైతు సత్యనారాయణ(48) సం.తనకున్న నాలుగు ఎకరాల పొలంలో వరి దిగుబడి రాకపోవడంతో మరలా అప్పు చేసి మూడు ఎకరాలలో పొగాకు సాగు చేసినప్పటికీ దిగుబడి రాక ఆ మొత్తం అప్పు తీర్చలేనని తీవ్ర మనోవేదనకు గురై శుక్రవారం సాయంత్రం పొలంలోనే పురుగుల మందు తాగాడు . అక్కడికి వచ్చిన బంధువులు, గ్రామస్తులు, అపస్మారక స్థితిలో ఉన్న సత్యనారాయణ చూసి గ్రామస్తులు లాగరాయి ప్రాథమిక వైద్యశాలకు తీసుకువెళ్లి వైద్యం అందించిన అనంతరం, మెరుగైన వైద్యశాల నిమిత్తం కాకినాడ జిజిహెచ్ తరలించారు. సత్యనారాయణ కాకినాడ జిజిహెచ్ లో వైద్యం పొందుతూ శనివారం మధ్యాహ్నం మృతి చెందారు. సత్యనారాయణకు భార్య ఎరికమ్మ అనే ( చిన్నారి ), నలుగురు సంతానం కలదు, కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## అటవీ ఫలసాయం రూ.38 లక్షలు.. మేనేజర్ విజయలక్ష్మి

రాజవొమ్మంగి, మార్చి 09, ప్రభాత వార్త



అటవీ ఫలసాయం రూ. 38 లక్షలు కొనుగోలు లక్ష్యమని రాజవొమ్మంగి జి. సి. సి. బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి అన్నారు. నల్ల జీడి పిక్కలు ధర కిలో రూ. 32 లకు పెరిగిందని ఆమె తెలిపారు. పిక్క తీసిన చింతపండు రూ. 67లు, నర మామిడి చెక్క కిలో రూ. 18లు, కుంకుళ్ళు కిలో రూ. 35లు, కరక్కాయలు కిలో రూ. 20 లు, షీకాయ కిలో రూ. 55లు, ముసుడి గింజలు కిలో రూ. 10లు, తిప్పతీగ కిలో రూ. 11లు ధర అని మేనేజర్ వెల్లడించారు. నవంబరు నెల నుండి మార్చి నెలాఖరు లోపు కొనుగోలు పూర్తి చేయాలని వివరించారు. చింతపండు 50 క్వింటాళ్ళు, నల్ల జీడి పిక్కలు 340 క్వింటాళ్ళు, నరమామిడి చెక్క 75 క్వింటాళ్ళు, కరక్కాయలు 5 క్వింటాళ్ళు, షీకాయ 50 క్వింటాళ్ళు, ముసుడి గింజలు 15 క్వింటాళ్ళు, తిప్పతీగ 10 క్వింటాళ్ళు కొనుగోలు చేయాలని మేనేజర్ వివరించారు. ఈకార్యక్రమంలో అకౌండెంట్ గౌరమ్మ, మాతయ్యమ్మ, ప్రమీల రాణి, రౌతు శ్రీనివాసరావు, లక్ష్మి, డీలర్స్ పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు కృష్ణకుమారి ప్లాంక్‌లు పంపిణీ



అరకులోయ, మార్చి 9, ప్రభాత వార్త :-

అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన గ్రామాల్లో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మానవ హక్కుల నేర నిరోధిక సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు కె కృష్ణకుమారి ఆదివారం స్థానిక ఏపీ టీ డబ్ల్యూ ఆర్ బాలికల పాఠశాలను సందర్శించి అక్కడ 10 వ తరగతి చదువుతున్న విద్యార్థినీలకు ప్లాంకులను పంపిణీ చేశారు. పది పరీక్షలు మరి కొద్ది రోజులలో ప్రారంభం కానుండడంతో ఉండడంతో కృష్ణకుమారి విద్యార్థినీలకు ఆల్ ది బెస్ట్ చెప్పి ప్లాంక్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులంతా పది పరీక్షలను మంచిగా వ్రాసి, మంచి మార్కులు ను తెచ్చుకోవాలన్నారు. అలాగే బాల్య వివాహాల కోసం కృష్ణకుమారి వివరించారు. చిన్న వయసులో వివాహాలు చేసుకోవద్దని, ఉన్నత విద్యనభ్యసించి, ఉన్నత స్థానాల్లో నిలవాలని ఆకాంక్షించారు.

# చలో విజయవాడ భగ్నంకు పోలీసులతో ప్రభుత్వం ప్రయత్నం

పాడేరు,మార్చ్9,ప్రభాతవార్త: అంగన్వాడీల

చలో విజయవాడ భగ్నం చేసేందుకు పోలీసులచే ప్రభుత్వం నిర్బంధం ప్రయోగిస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు. బోనంగి చిన్నయ్య పడాల్ వి ఉమామహేశ్వరరావు తీవ్రంగా ఖండిస్తున్నామని ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.ఈనెల 10వ తేదీన చలో విజయవాడ సమస్యలు పరిష్కారం కోసం వెళ్తుంటే. అంగన్వాడీల మండలం నాయకులకు పోలీస్ స్టేషన్లకు పిలిపించుకొని పోలీసులు బెదిరిస్తున్నారని మండిపడ్డారు. చలో విజయవాడ వెళ్ళటం లేదని రాసి రాతపూర్వకంగా ఇవ్వాలని పోలీసులు ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వలేదా అని ప్రశ్నించారు. అధికారంలో ఎక్కగానే సమస్యలను పక్కకు పోయాయా అని నిలదీశారు. అధికారం ఉంది కదా అని విర్రవీగితే జగన్ పరిస్థితి వస్తాదని జోష్యం చెప్పారు. ఇప్పటికైనా అంగన్వాడీల పైన నిర్బంధం ప్రయోగించరాదని అంగన్వాడీల యొక్క సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

# పిహెచ్‌సిలో కనీసం తాగునీరు చేతిపంపు లేక ఇక్కట్లు

**సమస్యలతో జడ్డంగి పిహెచ్‌సి**

రాజవొమ్మంగి, మార్చి 09, ప్రభాత వార్త





జడ్డంగి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు త్రాగునీరు చేతి పంపులేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో 37 గ్రామాలకు చెందిన 15, 898 మంది జనాబా కు వైద్యసేవలు అందిం చ్చాల్సి ఉంది. ఆశ్రమపాఠశాలలు, ఎంపిపి, జిపిఎస్ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలులో చిన్నారులకు వైద్య అందించాలి. రోజు వారీ రోగులు సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. రాజవొమ్మంగి, అడ్డతీగల, లాగరాయి ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో రోగులు కూడా ఇక్కడ వైద్య సేవలకు వస్తారు. పి. హెచ్. సి ప్రసవాలకు బర్త్ వెయిటింగ్ హాలు లేదు. నూతన భవనం మంజు రైనా కాగితాలకే పరిమితం అయ్యింది. ఉన్న ఆసుపత్రి గదుల్లో కంటి వైద్యులు, ఆయుర్వేద వైద్యులకు సరిపోయింది. రోగులకు ఉన్న ఆరు మంచాలపై ఉన్న పరుపులు కూడా కాలం చెల్లాయి.. నైట్ వాచ్ మెన్ లేరు. అసంపూర్తి ప్రహరీగోడ వలన పశువులు లోపలికి వస్తున్నాయి.వైద్య సిబ్బందికి నివాస భవనాలు లేవు. ప్రసవానికి వచ్చేవారికి భోజన సౌకర్యం లేక ప్రసవాలు సంఖ్య తగ్గుతోంది. రాజవొమ్మంగి పి. హెచ్. సి లో బర్త్ వెయిటింగ్ హాలు ఉన్నా 30 కిమీ పరిధిలో నుండి వచ్చి మరో 12 కి. మీ. ప్రయాణానికి వెళ్ళడానికి ముందుకు రావడం లేదు.రాజవొమ్మంగి పి. హెచ్. సి పరిధిలో జరగాల్సిన ప్రసవాలు రిఫర్ చేస్తున్నప్పుడు ఇక్కడ వారిని అక్కడ కు పంపినా ఒరిగేదేమీ లేదు. అధికారులు ఇప్పటికైనా త్రాగునీటి చేతిపంపు, బర్త్ వెయిటింగ్ హాలు, ప్రహరీగోడ, నైట్ వాచ్ మెన్, మందులు పెంపు, వైద్య సిబ్బందికి క్వార్టర్లు, అంబులెన్సు కూడా షెడ్ ఏర్పాట్లు చేయాలని గిరిజనులు కోరుతున్నారు. వేసవి సమీపిస్తున్న తరుణంలో త్రాగునీటి చేతిపంపును ఏర్పాటు చేయాలని మొరపెట్టుకొంటున్నారు.




### మే 11, 12, 13 తేదీల్లో పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి

# రాష్ట్రస్థాయి జాతర మహోత్సవాలు

**ఆలయ కమిటీ చైర్మన్, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు సమక్షంలో జాతర తేదీలు ఖరారు.**

**ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహణ:**



పాడేరు,మార్చ్9,ప్రభాతవార్త:

ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దేవత, గిరిజనుల ఇలవేల్పు, పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి రాష్ట్రస్థాయి జాతరను మే 11, 12, 13 తేదీల్లో నిర్వహించేందుకు ఆలయ కమిటీ నిర్ణయం తీసుకున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు వెల్లడించారు. ఉత్సవ తేదీలను ఖరారు చేసేందుకు ఆదివారం సాయంత్రం అమ్మవారి ఆలయంలో ఆలయ ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు అధ్యక్షతన గ్రామ పెద్దలు, పలు సంఘాల నాయకులు, వర్తక సంఘం నేతలతో సమావేశం నిర్వహించారు.ఈ ఏడాది రాష్ట్ర స్థాయి జాతర నిర్వహించేందుకు మే 11, 12, 13 తేదీలు దివ్యమైన ముహూర్తం అని ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్య శర్మ స్పష్టం చేశారు. దీంతో ఇదే ముహూర్తాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులు గ్రామ పెద్దలు ఏకీభవించారు. ఈ ఏడాది ఉత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు వెల్లడించారు. గతంలో కన్నా భిన్నంగా గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా భారీ స్థాయిలో ఏడాది మోదకొండమ్మ తల్లి ఉత్సవాలను నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ఆలయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు చెప్పారు. ఉత్సవాలకు మోదకొండమ్మ తల్లి భక్తులు, అన్ని వర్గాల ప్రజలు విరివిగా విరాళాలు ఇచ్చి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. త్వరలో పూర్తిస్థాయి ఉత్సవ కమిటీని వెల్లడిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు, మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, వైయస్సార్సీపి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు కురుస పార్వతమ్మ, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సిదరి మంగళన్నదొర, వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు రాంబాబు, వైయస్సార్ సిపి జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, వర్తక సంఘం నాయకులు అనిల్, బురెడ్డి నాగేశ్వరరావు, శివరాత్రి నాగేశ్వరరావు, ఉడా త్రినాథ్, మాజీ సర్పంచ్ వర్తన పిన్నయ్య దొర, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రమేష్ నాయుడు, గ్రామ పెద్దలు పలాసి కృష్ణారావు, కిల్లు రామ్మూర్తి నాయుడు, అధిక సంఖ్యలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ప్రతినిధులు, వర్తక సంఘం ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు

## జడ్డంగి శివాలయానికి పర్యాటకుల తాకిడి





రాజవొమ్మంగి, మార్చి 09, ప్రభాత వార్త

అధ్యాత్మిక పర్యాటకంగా ప్రసిద్ధి చెందిన శతాబ్దచరిత్ర గల జడ్డంగి గ్రామ శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జునస్వామి ఆలయంలో పూజలు, సమీపంలో గల జలపాతాలను చూడటానికి పర్యాటకులు తాకిడి రొజు రోజుకూ పెరుగుతుంది. ఆదివారం కాకినాడ జిల్లా ఎర్రవరం, జగ్గంపేట, రంగంపేట ప్రాంతాలు నుండి ప్రత్యేక వాహనాలలో తరలివచ్చారు. మడేరు జలపాతాలు వద్ద స్నానాలు చేసి ఏకరాతి గృహలో కొలువు దీరిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జున స్వామికి పూజలను చేసారు. ఆలయ పరిసరాల్లో ఆహార పదార్థాలను తయారు చేసుకొని భోజనాలను చేసి సాయంత్రం వరకూ ఉండి తిరిగి వెళ్లారు.

## కనీస సౌకర్యాలు లేకుండా ఉపాధి పనులు

**ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ,పృద్వి:**



పాడేరు,మార్చ్9,ప్రభాతవార్త:

ఉపాధి పనుల్లో కనీస సౌకర్యాలు,భద్రత లేకుండా భారీ ఎండలతో పనులు చేయవలసి వస్తుందని ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ , పృద్వి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లూరి జిల్లా ఏజెన్సీ 11 మండలాలలో ఆదివాసులకు ఉపాధి పనుల కోసం పనిముట్లు, మంచినీరు, టెంట్, మెడికల్ కిట్టు తదితర సౌకర్యాలు కల్పించవలసి ఉన్నప్పటికీ, ఎటువంటి సౌకర్యాలు కల్పించకుండా, వారికి కనీస భద్రత లేకుండా మొమ్మర ఎండతో పనులు చేయించుకుంటున్నారని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈరోజు తమ గ్రామమైన పెదబయలు మండలం గోమంగి పంచాయతీ సరియపల్లి కోలనీ మేము ఉపాధి పనులు చేయటం జరిగిందని అందులో ఎటువంటి సౌకర్యాలు లేకుండా అధికారులు ఉపాధి పనులు చేపిస్తున్నారని తక్షణమే అధికారులు ప్రభుత్వ స్పందించి, ఉపాధి పనుల సమయంలో వారికి కావలసిన అన్ని సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కే లాలి బాబు, సురేష్ కుమార్, వెంకటరమణ, కొండబాబు, కళ్యాణం, కోటి బాబు ఆర్ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి కార్మికుడూ భద్రత కిట్టుని ధరించాలి

## కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్

అనకాపల్లి, మార్చి 08, ప్రభాత వార్త :

భద్రత కిట్టు ని కార్మికుడు కచ్చితంగా ధరించాలని రాష్ట్ర కార్మిక మరియు కర్మాగార శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆదివారం స్థానిక పెంటకోట కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సంసవేశం లో యలమంచలి శాసన సభ్యులు సుందరావు విజయ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ 54వ జాతీయ భద్రత వారోత్సవాలలో భాగంగా ముఖ్యంగా అనకాపల్లి జిల్లాలో భద్రత పై పూర్తిగా కార్మికులకు అవగాహన కల్పించడం కోసం ముందుగా అనకాపల్లి జిల్లాలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సుమారుగా జిల్లాలో 884 పరిశ్రమలు ఉన్నాయి. వీటిలో 205 ప్రమాదకరమైన కార్యకలాపాలు నిర్వహించే పరిశ్రమలు ఉన్నాయని అన్నారు. అన్నింటిలో దాదాపు 1,28,000 మంది కార్మికులు పనిచేయుచున్నారని, ఈ సంఖ్యకు దాదాపు నాలుగు నుంచి ఐదు రెట్లు పరోక్షంగా ఉపాధి పొందే వారు ఉన్నారని అన్నారు. దీనివలన అనకాపల్లి పారిశ్రామిక కేంద్రంగా ఉండడంతో పాటు ప్రమాదాలకు కూడా కేంద్రంగా మారింది. ఈ పరిశ్రమలలో నిరంతరం ప్రమాదాలు జరుగుతుండడం మన అందరికీ బాధించదగ్గ విషయమని అన్నారు. ఈ తొమ్మిది నెలలో 43 మంది చనిపోవడం జరిగిందని, ముఖ్యంగా గత ప్రభుత్వం అలసత్వం వల్ల కార్మికుల భద్రత, ఆరోగ్యం విషయంలో చిత్తశుద్ధి లేకపోవడం, కార్మికుడుని చిన్నచూపు చూడడం వలన ఈ రోజు పరిస్థితి అస్తవ్యస్తంగా మారిందని అన్నారు. రాష్టంలో తొలిసారిగా ఇక్కడ ఈ కార్యక్రమన్ని నిర్వహించిన జె ఎన్.పి.సి. ఎం.ఎ, ఎం .ఎ.ఎస్.ఆర్.ఎం, మరియు ఎస్.ఓ.హెచ్.ఎస్. ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుపుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కర్మాగారాల్లో నూ, పరిశ్రమంలోనూ కార్మికులు సేఫ్టీ కిడ్స్ వేసుకొని పని చేయడం " అతని కోసం అతని కుటుంబం వేచి ఉందనే విషయాన్ని కార్మికులు గమనించాలన్నారు. యాజమాన్యాలు కార్మికులు ప్రభుత్వ యంత్రాంగ ము అందరూ కలిసి జీరో యాక్సిడెంట్స్ అనే నినాదంతోనే ముందుకు వెళ్లాల్సిందిగా కోరుకుంటున్నట్లు అయన తెలిపారు. మొన్న ఎస్సన్సియల్ కంపెనీలో జరిగిన సంఘటనలో 15 మంది చనిపోవడం జరిగిందని, వెను వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంఘటన స్థలానికి చేరుకొని పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు గురించి సలహాలు ఇవ్వడానికి వసుధ మిశ్రా గారి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఆ కమిటీ రిపోర్ట్ ఒక వారంలో కొలిక్కి వస్తుందని, వచ్చాక ఆ కమిటీ రిపోర్ట్ ఆధారంగా అన్ని భద్రతా చర్యలను తూచా తప్పకుండా పాటించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే రాష్ట్రం లోనే ఎక్కువగా ఈ జిల్లాలో కెమికల్ కర్మాగారాలు ఉన్నాయని, కర్మాగారాలలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు ఇక్కడ బర్న్ వార్డు లు లేవని, బర్న్ అంబులెన్సు లేవని, త్వరలో బర్న్ వార్డు లతో పాటు రెండు బర్న్ అంబులెన్సు ఏర్పాటు చెయ్యడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# సమర్ధవంతంగా విధులు నిర్వహించండి

## డి.ఎస్.పి "పోతిరెడ్డి"



(నక్కపల్లి, ప్రభాతవార్త)



ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణ ఉత్సవాల్లో భాగంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాసరావు ఉత్సవాలకు వచ్చిన సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఉత్సవాలు విజయవంతం అయ్యేంతవరకు ప్రతి ఒక్కరు విధులు నిర్వహించే విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దని సూచించారు. వచ్చిన సిబ్బందికి వారి వారి విధులు కేటాయించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా సోమవారం మధ్యాహ్నం నక్కపల్లి హై స్కూల్ గ్రౌండ్ లో జరిగే కార్యక్రమానికి రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత తో పాటు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా హాజరవుతున్నారని ,ఈ కార్యక్రమం జయప్రదంగా జరిగేటట్లు కృషి చేయాలని కోరుతూ అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత చేతులమీదుగా శక్తి యాప్ ప్రారంభించిన ఉన్నారని, ఆ సందర్భంగా ద్విచక్ర వాహనాలను పంపిణీ చేస్తారని తెలిపారు. ముందుగా వందమంది మహిళ పోలీసులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఉన్నారని చెప్పారు. ఆయనతోపాటు సిఐ కే. కుమార్ స్వామి, ఎస్ఐ సన్నీ బాబు తదితరులు ఉన్నారు.

# ఆకట్టుకుంటున్న విద్యుత్ అలంకరణలు





( నక్కపల్లి, ప్రభాతవార్త)

శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవాల్లో భాగంగా టిటిడి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విద్యుత్ అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.



మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాల్లో భాగంగా బందోబస్తు సంబంధించి ఎటువంటి ఏర్పాటు చేశారు అనే విషయం పైన డిఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాస్ రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితకు తెలియజేస్తున్న దృశ్యం... (నక్కపల్లి ,ప్రభాతవార్త)



# పేదలకు ఇళ్లస్థలం, ఇళ్లు మంజూరు చేయాలి

## 25 వ తేదీ వరకు జిల్లా చైతన్య అధ్యయనం యాత్ర

పాడేరు,మార్చ్9,ప్రభాతవార్త:

ఇల్లు నిర్మాణానికి పేదలకు స్థలం కేటాయించాలని సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస డిమాండ్ చేశారు.పార్టీ ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా చింతల వీధి పంచాయితి నడింలోవీధి లో సమస్యలపై స్థానికి ప్రజలతో సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పి అప్పల నరస మాట్లాడుతూ మార్చి 9వ తేదీ నుండి 28 తేదీ వరకు గ్రామ పర్యటన నిర్వహించి ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి అర్జీలు సమర్పించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సభలు నిర్వహిస్తున్నాం అన్నారు. ఇల్లు స్థలం లేని పేదలకు ప్రభుత్వం తక్షణమే స్థలం కేటాయించాలని ఇల్లు లేని వారికి ఇల్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. పీఎం జన్మన్ స్కీం కింద ఇవి మంజూరు చేస్తున్న ఇళ్లకు యూనిట్ కాస్టు ఐదు లక్షల రూపాయలకు పెంచాలని ఇల్లు లేని ప్రతి పేదలకు ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వ అప్పల నరస విజ్ఞప్తి చేశారు. త్రాగునీరు, పెన్షన్లు తదితర సమస్యలు తీవ్రంగా ఉందని అన్నారు. 200ఎకరాలకు సాగునీరు అందించేందుకు చెక్ డ్యాం నిర్మాణం చెప్పటాలని, చెరువు లో మట్టి పూడిక తీయాలని ప్రజలు కోరారు. పి.ఎం కిసాన్ కొంత మంది కి ప్రభుత్వం రాయితీ అందడం లేదని, ఉపాధి పనులు ప్రారంభం తక్షణం చేయాలని , గతం లో రెండు వారం రోజులుగా పనులు చేసిన వారికి డబ్బులు చెల్లించలేదని అన్నారు . ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఎల్. సుందరరావు, దాస్, పీసా కమిటీ ఉపాధ్యక్షుడు సత్తిస్ పాల్గొన్నారు.

# 'కళాతపస్వి' దామెర్ల పురస్కారం అందుకున్న బొడ్డేటి



చోడవరం, మార్చి 9, ప్రభాతవార్త :

విలక్షణ శైలితో తెలుగు చిత్రకళా రంగంలో ప్రత్యేకతను చాటుకుంటున్న విజయనగరం జిల్లా విశ్రాంత డ్రాయింగ్ టీచర్, సీనియర్ చిత్రకారుడు సూర్యనారాయణ ప్రతిష్టాత్మక కళాతపస్వి దామెర్ల రామారావు పురస్కారాన్ని అందుకున్నారు. చోడవరం చిత్రకళా పరిషత్ ద్వారా చిత్రకళాభివృద్ధికి తనవంతు కృషి చేస్తున్న ఆయన సేవలను గుర్తించి మచిలీపట్నం ఆర్ట్ అకాడమీ ఈ పురస్కారాన్ని ప్రధానం చేసింది. చిత్రకళా తపస్వి దామెర్ల రామారావు జయంతి, మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం చిత్రకళా శిబిరం ఏర్పాటు చేశారు. మచిలీపట్నంలోని సన్ స్టార్ స్కూల్ ఇందుకు వేదికగా నిలిచింది. అకాడమీ వ్యవస్థాపక కార్యదర్శి బి.ఎస్.వి.రమేష్, అధ్యక్షులు పి.ఎల్.మోహన్, ఉపాధ్యక్షులు పిఎస్ఎస్ ప్రసాద్ ల సమక్షంలో కాకినాడ ఆంధ్ర బ్యాంక్ విశ్రాంత జిల్లా చీఫ్ మేనేజర్ ఎం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి చేతుల మీదుగా పురస్కారాన్ని ప్రదానం జరిగింది. బొడ్డేటి సూర్యనారాయణతో మరో ఎనిమిది మంది చిత్రకారులకు దామెర్ల పురస్కారాలను ప్రదానం చేశారు. ఆ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ, దామెర్ల వంటి గొప్ప చిత్రకళా దార్శికుని పేరుమీద ఏర్పాటుచేసిన పురస్కారాన్ని అందుకోవడం గౌరవంగా భావిస్తున్నానని, ఈ పురస్కారంతో ఒక చిత్రకారుడుగా తన బాధ్యతను మరింత పెరిగిందని పేర్కొన్నారు. సూర్యనారాయణకు అందుకున్న ఈ పురస్కారం పట్ల చోడవరం చిత్రకారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రేమ సమాజము రాజు, ఓఆర్ఆర్సి ప్రసాద్, కొండలరావు మాస్టర్, ప్రకాష్ మాస్టర్, కన్నయ్యశెట్టి తదితరులు ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలావుండగా, గిరిజన జీవ వైవిధ్యాన్ని కళ్ళకు కట్టినట్లు కాన్వాస్ పై ఆవిష్కరించే సూర్యనారాయణ మూర్తి చేసిన చిత్రాలను చూసి ఆహుతులు, అతిథులు ప్రశంసలు కురిపించారు.

# సమస్యలు అధిగమించేందుకు చర్యలు : షుగర్స్ ఎండి

చోడవరం,మార్చి 9, ప్రభాత వార్త:

చోడవరం సహకార చక్కెర కర్మాగారంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని గోవాడ షుగర్స్ ఎం డి వి ఎస్ నాయుడు తెలిపారు.ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.1955 వ సంవత్సరములో రిజిస్టర్ అయి 1962 వ సంవత్సరములో 1000 టన్నుల క్రషింగ్ సామర్థ్యముతో ప్రారంభించబడినదనీ, దీనిని 1600 టన్నుల సామర్థ్యమునకు 1978 వ సంవత్సరములో, 2500 టన్నులకు 1990 వ సంవత్సరములో, 4000 టన్నుల గానుగట 2002-2003 సంవత్సరములో దఫ దఫాలుగా పెంచడం జరిగినదన్నారు. ప్రస్తుతము 23477 మంది షేర్ హెూల్డర్ లు గా , ఇందులో 14500 మంది రైతులు ప్రస్తుతం చెరకు సప్లై చేయుచున్నారన్నారు. చోడవరం నియోజకవర్గంలో 8 కాటాలు, మాడుగుల నియోజకవర్గములో 12 కాటాలు వెరసి 20 కాటాల ద్వారా ఫ్యాక్టరీకి చెరకు సప్లై చేయుచున్నారనీ,ప్రస్తుత పరిస్థితులలో వివిధ కారణాల వలన గిట్టుబాటు ధర లేక, లేబర్ చార్జీలు, రవాణా చార్జీలు పెరగడం, చెరకు పేమెంట్ సకాలములో అందకపోవడం మొదలగు కారణమల వలన చెరకు సాగు తగ్గిపోతున్నదన్నారు. ఫ్యాక్టరీ క్రషింగ్ 2006-07 లో 5.59 లక్షల టన్నుల నుంచి 2023-24 లో 1.71 టన్నుల కు తగ్గడం జరిగినది.క్రషింగ్ తగ్గడం, ఉత్పత్తి వ్యయం పెరగడం దృష్ట్యా ఆర్థికముగా ఒడిదుడుకులు చాలా వస్తున్నాయి.ఫ్యాక్టరీ సొంత వనరులు అనగా షుగర్, మొలస్సిస్ అమ్మి వాటి ద్వారా రైతుల పేమెంట్లు, కార్మికుల జీతభత్యాలు, ఫ్యాక్టరీ నిర్వహణ ఖర్చులు పెట్టడం జరుగుతున్నదన్నారు.ఈ సంవత్సరం 2024-25 సీజను ఓల్డ్ ఏజ్ మెషినరీ వలన సాంకేతిక లోపాలు రావడం, సరిచేసేందుకు స్కిల్డ్ లేబర్ లేకపోవడం అయినా ఎక్స్పర్ట్స్ ను బయట నుంచి తీసుకువచ్చి ప్రతీ సమస్యను సరిచేసి క్రషింగ్ సజావుగా చేసి రైతు సభ్యులకు ఇబ్బంది లేకుండా చేయుటకు అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు.రావలసిన ఆదాయం ఆంధ్ర ప్రదేశ్ ట్రాన్సకో, విజయ విశాఖ డైరీ, మార్కుఫిడ్, నంద్యాల వారి నుండి సేకరించి, ప్రస్తుతం గానుగట నడుపుతున్నామనీ, కొత్తగా ఉత్పత్తి అయిన పంచదార, మొలసెస్ విక్రయాలు చేపట్టుటకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.సదరు విక్రయ ఆదాయం వచ్చిన వెంటనే రైతుల, కార్మికుల బకాయిలు తీర్చగలమని తెలియచేయుచున్నా శాసన సభ్యులు సహకారములతో ప్రభుత్వ సహాయం కోసం నివేదనలు పంపడం జరిగినదన్నారు. ఇది కూడా ప్రభుత్వ పరిశీలనలో వున్నది. అతి త్వరలో సహాయం కూడ ప్రభుత్వం నుంచి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన హోంమంత్రి అనిత




(నక్కపల్లి, ప్రభాతవార్త)

పాయకరావుపేట నియోజకవర్గంలో పేదలకు హెూం మంత్రి వంగలపూడి అనిత నక్కపల్లి క్యాంప్ కార్యాలయం వద్ద సీఎం సహాయనిధి చెక్కులను ఆదివారం రాత్రి పంపిణీ చేశారు. పేదలకు వైద్య సాయంగా మంత్రి ఈ చెక్కులను అందజేశారు. అభివృద్ధి, సంక్షేమం దిశగా ఎన్డీయే కూటమి పాలన అందిస్తుందని హెూం మంత్రి అనిత అన్నారు. యల్లపు పార్వతి (65,783), నాగం రత్నం (79,995), గెద్దమూరి మాణిక్యం (1,00,000), చింతల పోలమ్మ (51,309), వంగలపూడి సూర్య లక్ష్మి (23,920) లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,అమల కంటి అబద్ధం, పెద్దిరెడ్డి చిట్టిబాబు, శ్రీను, విలియం కేరి, జానకి శ్రీనివాసరావు, వంగలపూడి గోవిందు, గుర్రం రామకృష్ణ లు ఉన్నారు.

# కోచెస్, రిఫరీ జడ్జింగ్ సెమినార్ కార్యక్రమం



నర్సీపట్నం,మార్చి 09,ప్రభాతవార్త:

నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో ఆదివారం నింజాస్ అకాడమీ ఆధ్వర్యంలో ఉషఉ బాక్సింగ్, థాయికొండో కిక్ బాక్సింగ్స్ గేమ్స్ లో నియోజకవర్గ స్థాయి సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తోట ప్రసాద్, మునికోటి విజయ్, బి.రాజేశ్వరి, ఎస్. అర్జున్రెడ్డి, ప్రియాంక, మౌనికలు హాజరయ్యారు. ఈ సెమినార్ గేమ్స్ యొక్క విధి విధానాలను వివరించడంతో పాటు క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ కోచ్, రిఫరీ జడ్జీ సెమినార్ జిల్లా స్థాయిలో కూడా జరుగుతాయని, దీనికి జిల్లా స్థాయి మండల స్థాయి నుండి జూనియర్, సీనియర్ కోచ్లు పాల్గొంటారని సీనియర్ కోచ్ యర్రా శేఖర్ తెలిపారు. వీటికి శాప్ కోచ్ అబ్బు సెమినార్ గేమ్స్ యొక్క రూల్స్ ను వివరించారు. దీనికి అకాడమికి చెందిన వెలగా నారాయణరావు స్పోర్ట్స్ టీషర్ట్ ను, భోజన వసతి కల్పించారు. అనంతరం సెలక్షన్స్ నిర్వహించి సర్టిఫికేట్లు అందజేశారు.

# పంచాయతీరాజ్ శాఖలో డైరెక్ట్ రిక్రూట్మెంట్ నుండి ఎంపిడివో పోస్టుల రద్దు పై నిరుద్యోగులు ఆందోళన

అనకాపల్లి, మార్చి 9, ప్రభాతవార్త :

పంచాయతీరాజ్ శాఖలో ఎంపీడీవో పోస్టుల రద్దు పై ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగుల ఐక్యవేదిక సంఘం సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు ఆదివారం విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి ఆశీస్సులతో గత వైసిపి ప్రభుత్వం హయాంలో నవరత్నాలు అమలు కోసం 77 డివిజనల్ డెవలప్మెంట్ పోస్టులు మంజూరు చేసి ఆ ప్రభుత్వ స్వలాభానికి సహకరించిన డి ఎల్ డి ఓ లకు పంచాయతీరాజ్ శాఖలో ప్రాధాన్యత ఇవ్వడం, ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి సిగ్గుచేటని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగుల ఐక్యవేదిక ఆరోపించింది. గ్రూప్ వన్ పోస్టుల్లో చిట్టచివరగా ఉన్న మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ పోస్టులను ఏకపక్షంగా డైరెక్ట్ రిక్రూట్మెంట్ నుండి రద్దుచేసి నిరుద్యోగుల ఆశలు అడియాసలు చేసిందని , కూటమి ప్రభుత్వానికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి కి తప్పుడు వివరాలతో కొందరు డి ఎల్ డి వో లు చేస్తున్న అరాచకాలకు పంచాయతీ వ్యవస్థ కుప్పకూలే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖలో సంస్కరణల పేరుతో డైరెక్ట్ రిక్రూట్మెంట్ లో 250 ఎంపీడీవో పోస్టులను గ్రూప్1నుండి తప్పించడం పెద్ద పొరపాటని అన్నారు. కూటమి పెద్దలు గత వైసిపి ప్రభుత్వం లో ఏర్పాటు చేసిన డి ఎల్ డి వో పోస్టులకు ప్రాధాన్యత మానుకోవాలని తాము కోరుతున్నామన్నారు. గ్రూప్ వన్ లో డిఎల్డివో పోస్టులను చేరుస్తున్నట్లు కూటమి ప్రభుత్వం ప్రకటించిందని అయితే ప్రస్తుతం ఉన్న డి ఎల్ డి వో లు తన స్వలాభం కోసం ఈ పోస్టుల్లోకి రావడంతో ఇప్పట్లో ఈ పోస్టులు ఖాళీయే పరిస్థితి లేదని ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా గ్రూప్ వన్ పరీక్షకు హాజరయ్యే నిరుద్యోగులకు ఎంపీడీవో పోస్టులు డైరెక్ట్ రిక్రూట్మెంట్ రద్దుతో ఉన్న పోస్టులకు కాస్త తగ్గిపోయాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి గ్రూప్ వన్ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఇటీవల మెగా డీఎస్సీ ప్రకటనతో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జోష్ పుట్టించారు .అయితే సంస్కరణల పేరిట ఎంపీడీవో ఖాళీలను బ్లాక్ చేస్తున్న సమాచారంతో నిరుద్యోగులు డీలాపడ్డారని అన్నారు. కొంతమంది డీఎల్డీవో పోస్టుల్లో ఉన్న అధికారులు, మరి కొంతమంది పంచాయతీరాజ్ కమిషనర్ ఆఫీస్ అధికారులు తప్పుదోవ పట్టించి ఎటువంటి క్యాబినెట్ సబ్ కమిటీ ప్రసక్తి లేకుండా ,ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అనుమతి లేకుండా నిరుద్యోగ సంఘాలతో సంప్రదింపులు లేకుండా గ్రూప్ 1 సర్వీసులు నుండి ఎంపీడీవో పోస్టులను తొలగించడానికి కుట్ర చేసి చట్టంగా మార్చే పరిస్థితి తీసుకురావడం పంచాయతీరాజ్ శాఖ అధికారుల కే సిగ్గుచేటని ఈ సందర్భంగా వారు అభిప్రాయపడ్డారు .త్వరలోనే రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి పంచాయతీరాజ్ శాఖలో జరుగుతున్న అన్యాయాలపై పూర్తిస్థాయిలో వివరాలు అందిస్తామని ప్రకటించారు. డి ఎల్ డిఓ లు వాళ్ళ స్వార్థం కోసం స్వతంత్ర వ్యవస్థగా ఉన్న గ్రామపంచాయతీ వ్యవస్థను ప్రజా పరిపాలన వ్యవస్థలోకి తీసుకువచ్చి రాజకీయంగా మార్చడానికి మాత్రమే ఈ ప్రయత్నాలని స్వతంత్రంగా వ్యవహరిస్తున్న డిపిఓ ,డిఎల్పిఓ లను ఉత్సవ విగ్రహాలుగా మార్చడానికి డియల్ డీఓ లు చేసిన ఎత్తుగడకు పంచాయతీరాజ్ డైరెక్టర్ నుండి అధికారులందరూ వారికి సహాయ సహకారాలు అందించడంతో ఇప్పటికే రాష్ట్రంలో గ్రామపంచాయతీ వ్యవస్థ లో డిఎల్డిఏవోలను డిపిఓలుగా నియమించడంతో వారిలో కొందరు పనితీరు సరిగా లేక ప్రభుత్వ నిర్వహిస్తున్న ఐవి ఆర్ఎస్ సర్వేలో ప్రజల నుండి అనేక సమస్యలు బయటపడడంతో పంచాయతీరాజ్ వ్యవస్థ పనితీరు భ్రష్టపట్టిపోయిందని ప్రస్తుత సర్వేలో చెబుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఎంపీడీవో పోస్టులను గ్రూప్ అండ్ లో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగుల ఐక్యవేదిక అధ్యక్షులు శ్రీనివాసరావు ,కార్యదర్శి శిష్ట రోహిత్ , ఉపాధ్యక్షులు వెలుగుల గాయత్రి తదితరులు కోరుతున్నారు.

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న హోంమంత్రి అనిత



(నక్కపల్లి, ప్రభాత వార్త)

ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవ భాగంగా మన ఏర్పాట్లు పరిశీలించడానికి వచ్చిన రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెతోపాటు కొప్పిశెట్టి వెంకటేష్, బుజ్జి ,కురం దాసు నూకరాజు, గుర్రం రామకృష్ణుడు ఉన్నారు.

# అశ్వ వాహనంపై తిరువీధి సేవ



(నక్కపల్లి ,ప్రభాతవార్త )

ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవంలో భాగంగా అంకురార్పణ అనంతరం అశ్వ వాహనంపై తిరువీధి సేవ నిర్వహించారు.

శ్రీకాకుళం వార్త



# వైభవ్ జ్యూయలర్స్ ఇప్పుడు మన పలాసలో.. గొప్ప ప్రారంభం

## షోరూంను ప్రారంభించిన పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి






శ్రీకాకుళం, మార్చి 9 ప్రభాతవార్త

కోస్తాంధ్రా, తెలంగాణలో ప్రముఖ ప్రాధాన్యత కలిగి వినియోగదారుల ఆదరాభిమానాలతో విశాఖ పట్నం, గాజువాక, గోపాలపట్నం, అనకాపల్లి, కాకినాడ, రాజమహేంద్రవరం, తుని, పార్వతీపురం, బొబ్బిలి, శ్రీకాకుళం, విజయనగరం, రాజాం, అనంతపురం, అమలాపురం, యలమంచిలి, దిల్‌షుక్ నగర్, ఎఎస్‌రావ్ నగర్ మరియు మంచిర్యాలలో 18 బ్రాంచీలతో వైభవ్ జ్యూయలర్స్ ప్రసిద్ధి పొందింది. ఉత్తమ నాణ్యత మరియు అనువైన ధరలతో విభిన్న డిజైన్‌లతో బంగారు ఆభరణాలు, వజ్రాభరణములు, రత్నాలు మరియు వెండి ఆభరణములు, పూజా వస్తువులతో అసంఖ్యాక ఆభరణాల శ్రేణి కలిగి అసాధారణ అమ్మకాలతో కస్టమర్ల ఆమోదం పొందిన విషయం విధితమే. ఆదివారం పలాసలో వైభవ్ జ్యూయలరీ 19వ షోరూమ్‌ను ప్రత్యేక అతిథులు పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి, క్యాష్యు ట్రేడర్ మల్లా కాంతారావు ప్రారంభించగా వైభవ్ సంస్థల సిఎండి భారత మల్లికా రత్నకుమారి గ్రంధి, హోల్‌టైమ్ డైరెక్టర్ సాయికీర్తన గ్రంథి, సీఓఓ గొంట్ల రాఖాల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిందూరి వెంకటేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశిష్ట అతిథులు మాట్లాడుతూ వైభవ్ జ్యూయలర్స్ తమ విస్తృతమైన శ్రేణి మరియు అద్భుతమైన పనితనం గల బంగారు ఆభరణాలను ఇప్పుడు పలాస మరియు చుట్టుప్రక్కల ఉన్న వినియోగదారులకు అందించడం శుభ పరిణామమని, అభినందనీయమని ప్రశంసించారు. ఈ సందర్భంగా వైభవ్ సంస్థ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కె.రఘునాథ్ మాట్లాడుతూ వినియోగదారులకు అద్భుతశ్రేణి షాపింగ్ అనుభవంతో పాటు విస్తృత శ్రేణిలో 916 హాల్‌మార్క్‌డ్ బంగారు ఆభరణాలు, సర్టిఫైడ్ డైమాండ్స్, సాధారణ వెండి వస్తువులు మరియు వెండి వివాహ ఆభరణములు అందించాలనే ఉద్దేశ్యంతో నేడు తమ వైభవ్ జ్యూయలరీ 19వ షోరూమ్‌ను పలాసలో ప్రారంభించుచున్నామని తెలిపారు. ప్రారంభోత్సవ కానుకగా బంగారు ఆభరణాలపై తరుగు 6.9 శాతం నుంచి మరియు సాధారణ వెండి వస్తువులు మరియు పట్టీలపై తయారీ చార్జీలు లేకుండా మరియు మార్చి 9 నుంచి మార్చి 30 వరకు ప్రతి రూ.9999లు కొనుగోలుపై ఒక కూపన్ పొంది, డ్రాలో 2 హోండా యాక్టివా 110 సిసి స్కూటర్లు ఇద్దరు విజేతలకు గెలుచుకునే అవకాశం తమ పలాస షోరూమ్‌లో అందిస్తున్నామని, వినియోగదారులు తమ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

## వ్యవస్థాపకత, విస్తరణకు సమర్థ్ వర్క్‌షాప్

టెక్కలి, మార్చి 9 ప్రభాతవార్త

వ్యవస్థాపకత, డిజిటల్ రంగాల విస్తరణకు భారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, చిన్న వ్యాపారాలు చేతి వృత్తుల వారికి తగిన సాధికారిత అందించడం పట్ల తన నిబద్ధతను మరింతగా వెల్లడిస్తూ ఆంధ్రప్రదేశలోని నరసరావుపేటలో ఒక వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఈ వర్క్‌షాప్ ఈ ప్రాంతంలోని మహిళా స్వయం సహాయక బృందాలు, వ్యవస్థాపకులు మరియు మహిళా విద్యార్థులలో వ్యవస్థాపకత డిజిటల్ చేరికను పెంపొందించడానికి కీలక వేదికగా పని చేయడం లక్ష్యంగా పెట్టుకుందని ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ చీఫ్ కార్పోరేట్ అఫైర్స్ ఆఫీసర్ రజనీష్ కుమార్ తెలిపారు.

## బుకింగ్‌లు ప్రారంభం

ఎచ్చెర్ల, మార్చి 9 ప్రభాతవార్త

లెక్సస్ ఇండియా కొత్త లెక్సస్ ఎల్ఎక్స్ 500డీ ఎస్యూవీ కోసం బుకింగ్‌లు ప్రారంభమైనట్లు అధికారికంగా ప్రకటించింది. లగ్జరీ, కేపబులిటీ, అల్టిమేట్ స్ట్రెంగ్త్‌తో రీడిఫైన్ చేయబడింది. భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ప్రదర్శించిన ఎల్ఎక్స్ 500 డీ రోడ్డుపై, వెలుపల రెండింటికి అసమానమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది. కొత్త ఎల్ఎక్స్ 500 డీ శక్తి, పనితీరుతో నిర్దేశించని భూభాగాన్ని జయిస్తుంది. ఎల్ఎక్స్ 500 డీ ట్విన్ టర్బో సిస్టమ్‌తో శక్తివంతమైన 3.3 ఎల్ వీ6 డీజిల్ ఇంజిన్‌తో వస్తుంది.

## విశ్వహిందూ పరిషత్ ధర్నాను విజయవంతం చేయాలి

కోటబొమ్మాళి, మార్చి 9 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా రాయచోటిలో హిందువులపై ముస్లింలు దాడి చేసిన ఘటనకు నిరసనగా ఈ నెల 10వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద విశ్వ హిందూ పరిషత్ తలపెట్టిన బంద్ విజయవంతం చేయాలని భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు అన్నారు. ఆదివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ రాయచోటిలో ఈ నెల 4వ తేదీన వీరభద్రస్వామి ఆలయం పర్వేటి ఉత్సవంలో భక్తులు ఊరేగింపు చేస్తుండగా హిందువులపై ముస్లింలు దాడి చేశారని అన్నారు. ముస్లింలను పోలీసులు అదుపు చేయడంలో విఫలమవ్వడం కాకుండా పక్షపాతి ధోరణితో హిందువులపై అమానుషంగా లాఠీ చార్జ్ చేసి తీవ్రంగా గాయపరిచారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ఉత్సవ విధులు సక్రమంగా నిర్వర్తించని, బాధిత హిందువులపై తప్పుడు కేసులు పెట్టిన ఎస్పైని సస్పెండ్ చేస్తూ పెట్టిన తప్పుడు కేసులు ఉపసంహరించుకోవలని ఆయన డిమాండ్ చేశారు.

## ప్రశాంతంగా ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశ పరీక్ష

సీతంపేట, మార్చి 9 ప్రభాతవార్త



సీతంపేట గిరిజన బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఇంటర్ మొదటి సంవత్సరం, 8వ తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా నిర్వహించారు. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రతిభా పాఠశాల (ఎస్ఓఈ) జోగంపేట బాలుర, మారికవలస బాలికలు విషన్నపేట పాఠశాలలో ప్రవేశానికి ఈ పరీక్షలు నిర్వహించారు. 8వ తరగతిలో ప్రవేశానికి 65 మంది విద్యార్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు పెట్టుకోగా వీరిలో 58 మంది ప్రవేశ పరీక్షకు హాజరయ్యారు. ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి సంబంధించి 347 మంది విద్యార్థులు ధరఖాస్తులు పెట్టుకోగా 325 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్ డి.అరుణజ్యోతి పరిశీలకులు డి.శ్రీరామ్మూర్తి తెలిపారు.

## బీసీ స్టడీ సర్కిల్‌లో డీఎస్సీ కోసం ఉచిత ఆన్‌లైన్ శిక్షణ

శ్రీకాకుళం, మార్చి 9 ప్రభాతవార్త



మెగా డిఎస్సీ పరీక్షకు అభ్యర్థులకు ఆంధ్రప్రదేశ్ బిసి స్టడీ సర్కిల్ ఉచిత ఆన్‌లైన్ శిక్షణ ఇవ్వనుంది. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ సంచాలకులు విజయవాడ వారి ఆదేశాల మేరకు ఈ శిక్షణను ప్రారంభించనున్నట్లు బిసి స్టడీ సర్కిల్ శ్రీకాకుళం సంచాలకులు ఇ.అనురాధ తెలిపారు. టెట్ (టీచర్ ఎలిజిబిలిటి టెస్ట్) పరీక్షలో అర్హత సాధించిన శ్రీకాకుళం జిల్లాలోని బిసి, ఈబీసీ కేటగిరికి చెందిన అభ్యర్థులు ఈ ఉచిత ఆన్‌లైన్ శిక్షణకు ధరఖాస్తు చేసుకోవచ్చు. అభ్యర్థుల ఎంపిక టెట్ పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా జరుగుతుంది. ఆసక్తిగల అభ్యర్థులు తమ 10వ తరగతి, ఇంటర్మీడియెట్, డిగ్రీ మార్కుల జాబితాలు, కుల, ఆదాయ ధృవీకరణపత్రాలు (2లక్షల లోపు), టెట్ మార్కుల జాబితా, రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలతో శ్రీకాకుళంలోని 80 అడుగుల రోడ్డులో టీడీపీ భవనం వెనుక ఉన్న ఎపీ బీసీ స్టడీ సర్కిల్ కార్యాలయంలో మార్చి 10వ తేదీ నుంచి నేరుగా ధరఖాస్తు చేసుకోవచ్చు. మరిన్ని వివరాలకు 7382975679, 9295653489 నెంబర్లుకు సంప్రదించవచ్చు.

## జడ్పీలో నేడు గ్రీవెన్స్ నిర్వహణ

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి -జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, మార్చి 9 ప్రభాతవార్త



ఈ నెల 10వ తేదీ సోమవారం శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం నాడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జడ్పీ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుంచి నిర్వహించడం జరు గుతుందని ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## స్వర్ణభారతి డిగ్రీ కాలేజీలో ఫేర్‌వెల్‌డే వేడుకలు

ఇచ్ఛాపురం, మార్చి 9 ప్రభాతవార్త




స్థానిక స్వర్ణభారతి డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు మొదటి మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే ధ్యేయంగా చదువుకుని ముందుకు సాగాలని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. చాట్ల తులసీదాస్‌రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ సుజాత, చాట్ల రాము, నవీన, నీలిమ, డిగ్రీ కళాశాల, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్స్ సందీప్, జయప్రకాష్ మరియు అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## ఘనంగా శ్రీపంచముఖాంజనేయస్వామి వార్షికోత్సవం

ఇచ్ఛాపురం, మార్చి 9 ప్రభాతవార్త



ఇచ్ఛాపురం పట్టణంలోని పాత బజారు జంక్షన్‌లో వేంచేసి ఉన్న శ్రీదక్షిణకాళీమాత మందిరం, శ్రీపంచముఖాంజనేయ స్వామి వారి వార్షికోత్సవం ఈ నెల 9 ఆదివారం దైవాజ్ఞ తెన్నేటి తేజేశ్వరశర్మచే వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 5 గంటలకు శ్రీగణేశ, శ్రీసుబ్రహ్మణ్యేశ్వర, శ్రీదక్షిణకాళీ అమ్మవారి మరియు పంచముఖ ఆంజనేయస్వామి వార్ల మార్జనలు, విశిష్ట సంకల్పం, గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య సాధన, మాతృ మండలార్చన, ఋత్విక్ వరుణ, రక్షాధారణ, మండపార్చనలు, శ్రీలక్ష్మీగణపతి అర్చన, తర్పణం, హోమం, దుర్గా సప్తశతి పారాయణ, మధ్యాహ్నం 12 గంటలకు మహానైవేద్యం, ప్రసాద వితరణ, సాయంత్రం 4 గంటలకు శ్రీగణేశ, శ్రీసుబ్రహ్మణ్య, శ్రీపంచముఖ ఆంజనేయ మరియు శ్రీదక్షిణకాళీ దేవత విశిష్ట అర్చనలు నిర్వహించారు. మహిళలచే కుంకుమపూజలు నిర్వహించారు. దుర్గా సప్తశతి, హోమం, పూర్ణాహుతితో ఈ కార్యక్రమం ముగిసింది.

## రవీంద్రభారతిలో ఘనంగా వీడ్కోలు వేడుక

నరసన్నపేట, మార్చి 9 ప్రభాతవార్త



నరసన్నపేట రవీంద్రభారతి పాఠశాలలో వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ చదువును పూర్తి చేసుకుని తోటి విద్యార్థులకు, టీచర్లకు విద్యాసంస్థకు వీడ్కోలు చెప్పాల్సి వస్తోంది. ఈ సందర్భాన్ని ప్రతి విద్యార్థి ఎదర్కోక తప్పదు. ఒకే సమయంలో సంస్థను తమను విడిచి వెళ్లిపోతున్నామని బాధ, జీవితంలో ముందుకు సాగుతున్నామనే సంతోషం రెండు ఉద్వేగాలు కలుగుతాయి. ఇలాంటి సమయంలో చాలా హుందాగా ప్రభావంతంగా ఉండాలి. భవిష్యత్తును ఆనందమయంగా మార్చుకునేందుకు చాలా శ్రమ పడాలి, కష్టపడాలి.ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఆత్మ విశ్వాసాన్ని నింపుకుని జీవితంలో ఎలాంటి సవాల్ అయినా సులభంగా ఎదుర్కోగలిగే ప్రయత్నాన్ని ప్రతి ఒక్క విద్యార్థి సాధించాలి. మీ అందరు మంచి భవిష్యత్తును పొందాలని, పదవ తరగతి పరీక్షల్లో అద్భుతమైన ఫలితాలను సాధించాలని ఆశిస్తూ ఆశీర్వదిస్తున్నానని పాఠశాలల చైర్మన్ ఎంఎస్ మణి అన్నారు. ఉపాధ్యాయులు నిజానికి ఎప్పుడూ కఠినంగా ఉండరు. కోపం లేనప్పుడు తమ ఔదర్యాన్ని చూపిస్తూ మీ భవిష్యత్తు కోసమే శ్రమిస్తారని నార్త్ ఆంధ్ర జోన్ జోనల్ ఇన్‌చార్జ్ ఎస్.వెంకటేష్ అన్నారు. మా విధులను నిర్వర్తించేటప్పుడు మేము కొన్నిసార్లు కఠినంగా ఉన్నప్పటికీ భవిష్యత్తులో వచ్చే అన్ని రకాల పరిస్థితులను మిమ్మల్ని సిద్ధం చేయాలనే ఉద్దేశ్యంతోనే మేము అలా చేశామని జీవితం ఎల్లప్పుడూ సజావుగా ఉండకపోవచ్చు. కాబట్టి మీరు సవాళ్లను, వివాదాలను ఎలా అధిగమించాలో కూడా తెలుసుకోవాలని రవీంద్రభారతి పాఠశాలల సీజీఎంజీ ఆర్.వసంత అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ధర్మాన వాసుదేవరావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## ఘనంగా ముగిసిన శిర్లు యాత్ర

వీరఘట్టం, మార్చి 9 ప్రభాతవార్త



మండల కేంద్రం వీరఘట్టంలో ప్రముఖ యజుకర్త ఎస్‌విఎల్ఎన్ శర్మయాజీ ఆధ్వర్యంలో జరుగుతున్న శిర్లు యాత్ర ఆదివారంతో ఘనంగా ముగిసింది. ప్రతి ఏడాది మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు ఈ ఏడాది కూడా ఎంతో ఘనంగా ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్లను ఏర్పాటు చేశారు. మెయిన్‌రోడ్డు గుండా రంగురంగుల విద్యుత్ అలంకరణతో ఎంతో అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేశారు. యాత్ర చివరిరోజు కావడంతో శిర్లు పోతన్నను దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. దీంతో ప్రాంతమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. వీరఘట్టం మండలంతో పాటు జియ్యమ్మవలస, గరుగుబిల్లి, వంగర మండలాల నుంచి భక్తులు తరలి వచ్చి శిర్లుపోతనన్నను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా శ్రీకృష్ణా సేవాసంఘం అన్ని ఏర్పాట్లు చేసింది.

## పొందూరులో గ్రామీణ ప్రాంతాలకు బీటీ రోడ్లు

ఆముదాలవలస, మార్చి 9 ప్రభాతవార్త



ఆముదాలవలస నియోజకవర్గం పరిధి పొందూరు మండలంలో వివిధ గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ బీటీ రహదారి సౌకర్యాన్ని కల్పించేందుకు ఎంజిఎనఆర్ఈజీఎస్ నిధులు ఆర్అండ్‌బి ద్వారా మంజూరయ్యాయని స్థానిక ఎమ్మెల్యే పీయుసీ చైర్మన్ కూన రవికుమార్ కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని లోలుగు నుంచి వి.ఆర్.గూడెంకు బిటి రహదారి నిర్మాణానికి 195 లక్షలు, లచ్చయ్యపేట నుంచి కావలి రోడ్డు వరకు 120 లక్షలు, మలకాం నుంచి మధుపం వరకు 170 లక్షలు, సిహెచ్ రాజా నుంచి అదపాక గుర్రాల పాలెం వరకు 180 లక్షలు, అదపాక గుర్రాలపాలెం నుంచి రెడ్డిపేట వరకు 200 లక్షలు, లోలుగు విఆర్ గూడెం నుంచి పొందూరు వరకు 195 లక్షలు నిధులతో ఆరు తారు రోడ్ల నిర్మాణానికి మొత్తం 1060 లక్షలు నిధులు మంజూరైనట్లు వివరించారు. గ్రామీణ ప్రాంత రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరుచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఆర్అండ్‌బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డికి రవికుమార్ ధన్యవాదాలు తెలిపారు.

## శర్లి పోతన్న యల్లమాంబ మహోత్సవానికి హాజరైన 'లోతుగెడ్డ'

కొత్తూరు, మార్చి 9 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని వంశధార నదీ తీర గ్రామం నివగాంలో శ్రీశ్రీశ్రీ శిర్లపోతన్న యల్లమాంబ జామి యాత్ర మహోత్సవానికి మండల పరిషత్ ఉపాధ్యక్షులు లోతుగెడ్డ తులసీ వరప్రసాద రావు ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా లోతుగెడ్డకు గ్రామ స్తుల నుంచి ఘనస్వాగతం లభించింది. అనంతరం శ్రీశ్రీశ్రీ శిర్లపోతన్న యల్లమాంబ స్వామివారిని లోతుగెడ్డ తులసీ వరప్రసాద రావు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. రేగేటి కన్నయ్య స్వామి, ఎంపీటీసీ ప్రతినిధి బిల్లింగి సంజీవరావు, సౌంత్యాన వినోద్, సుంకు ప్రసాద్, బూరాడ సుందరనారాయణ, పోతురాజు, నివగాం గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవెంకటేశ్వరుని కళ్యాణం

సంతబొమ్మాళి, మార్చి 9 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండల కేంద్రంలో వెలసిన శ్రీదేవి, భూదేవి సమిత శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రతి ఏటా వార్షికోత్సవం సందర్భంగా వేదపండితులచే స్వామి వారి కళ్యాణమహోత్సవం కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు. శనివారం సాయంత్రం స్వామి వారి ఉత్సవ మూర్తులను సంతబొమ్మాళి పురవీధుల్లో తిరువీధి నిర్వహించి విఘ్నేశ్వర పూజ, పుణ్యావచన, అంకురార్పణ కార్యక్రమం చేశారు. సంతబొమ్మాళి పండితులు బంకుపల్లి వెంకన్నబాబు ఆధ్వర్యంలో వేద పండితులు సురేష్‌శర్మ స్వామి వారి కళ్యాణం జరిపించారు. కోటబొమ్మాళి వాస్తవ్యులు బోయిన గోవిందరాజులు, శరదా దంపతులు సౌజన్యంతో ప్రతి ఏటా ఈ స్వామి వారి కళ్యాణం దగ్గరుండి జరిపించడం విశేషం. అలాగే గ్రామస్తులు, వందలాది మంది శ్రీవెంకటేశ్వర స్వామి భక్తులు ఈ కళ్యాణంను తిలకించి స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకూడదు

రాజాం, మార్చి 9 ప్రభాతవార్త



ఆదివారం నుంచి జరుగుతున్న పోలిపల్లి పైడి తల్లమ్మ జాతర జరుగుతున్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వయంగా దగ్గరుండి పర్యవేక్షణ చేస్తూ పోలీస్ సిబ్బందికి సూచనలు ఇస్తున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జాతర జరుగుతున్న తరుణంలో పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అలాగే జాతరలో ఎటువంటి అల్లర్లు, దొంగతనాలు అరికట్టేందుకు ప్రత్యేక పోలీస్ బలగాలను రంగంలోకి దింపుతున్నట్లు తెలిపారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి మీకు జాతరలో ఎవరైనా ఆకతాయిల వలన ఎటువంటి ఇబ్బంది గురి చేసినా కంట్రోల్ రూమ్‌లో ఫిర్యాదు చేసినట్లయితే వారిపై తగు చర్యలు తీసుకోబడునని చెప్పారు. ఈ సందర్భంగా జాతరకు వస్తున్నభక్తులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసు వారికి సహకరించవల్సిందిగా కోరారు.

## ఉద్దానం కిడ్నీ విషాదాల పుస్తకం ఆవిష్కరణ

సోంపేట, మార్చి 9 ప్రభాతవార్త



ఉద్దానం కిడ్నీ బాధితుల సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలన్న లక్ష్యంతో బద్రి కూర్మారావు రాసిన ఉద్దానం కిడ్నీ విషాదాల పుస్తకాన్ని సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ ఆర్.వి.రమణ ఆవిష్కరించారు. చత్తీస్‌ఘడ్, రాయపూర్‌లో జరిగిన ద్వితీయ తెలుగు మహాసభలు రుద్రమూర్తి నిర్వహణ సారధ్యంలో బి.తులసిరావు అధ్యక్షతన జరిగింది. మండల బుద్ధ ప్రసాద్, గజల్ శ్రీనివాస్, ప్రముఖ సినీ నటులు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ జానపద కళాకారుడు కూర్మారావు సేకరించి ప్రచురించారు. ఉద్దాన కిడ్నీ బాధితుల సమస్యను శాశ్వతపరిష్కారం చేయవల్సిందిగా శిష్టు మనోజ్ కుమార్ డాక్టర్‌కుమార్ నాయక్, సొర్ర రామారావు, పొట్టి శివకమార్, రచయిత నిషితాపి టి.కృష్ణమూర్తిలు ఈ సందర్భంగా నివేదించారు.

## యధావిధిగా ఐటీడీఏలో ప్రజాగ్రీవెన్స్

సీతంపేట, మార్చి 9, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిపోవడంతో సీతంపేట ఐటీడీఏలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఈ నెల 10 సోమవారం నుంచి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని ఐటీడీఏ పీఓ సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజనులు తమ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించుకోవచ్చని తెలిపారు. అన్ని శాఖలకు చెందిన అధికారులు ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమానికి యధావిధిగా హాజరు కావాలని కోరారు.

## నెల్లిగండిలో 1500 లీటర్లు బెల్లపు ఊటలు ధ్వంసం

సీతంపేట, మార్చి 9 ప్రభాతవార్త



మారుమూల ప్రాంతమైన నెల్లిగండిలో నాటుసారా తయారీకి సిద్ధంగా ఉంచిన 1500లీటర్ల బెల్లపు ఊటలు ధ్వంసం చేసినట్లు సీతంపేట ఎస్సై అమ్మన్నరావు ఆదివారం తెలిపారు. ముందస్తు సమాచారం మేరకు పూతికవలస పంచాయతీ పరిధిలో ఉన్న నెల్లిగండి గ్రామ సమీపంలో తమ సిబ్బందితో నాటుసారా తయారీ కేంద్రంపై దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. నాటుసారాకు ఉపయోగించే 20ప్లాస్టిక్ డ్రమ్ములను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా సీతంపేటలో హెల్మెట్ వినియోగంపై ట్రైనీ ఎస్సై శిరీష ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ సంజీవ్, కృష్ణమూర్తి, గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయు శ్రామిక మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సదస్సు

కొత్తూరు, మార్చి 9 ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం కొత్తూరులో ఆదివారం సీఐటియు శ్రామిక మహిళా సంఘం ఆధ్వర్యంలో సదస్సు జరిగిం ది. ఈ సదస్సు డి.అనురాధ, కె.జ్యోత్స్న, కె.ఉమాల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐటియు నాయకులు కె.నాగమణి, ఐద్వానేత ఎ.మహలక్ష్మిలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజ వేస్తున్నారని అన్నారు. అయినా మహిళలు ఇంకా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. వీటిని అధిగమించడానికి మహిళలంతా సంఘటితం కావడంతో పాటు మానసిక శారీరక ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని వీరిరువురూ సంయుక్తంగా పిలుపునిచ్చారు. మహిళా సంఘం జిల్లా కన్వీనర్ ఎ.లక్ష్మి మాట్లాడుతూ ఓటుహక్కు, పని గంటల తగ్గింపు, వేతనాల పెంపు కోసం మహిళలు పోరాడిన దినం మార్చి 8 అని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఈ స్ఫూర్తితో మహిళలు ఏకం కావాలని అన్నారు. కె.నాగమణి మాట్లాడుతూ మమిళలు ఉదయం నుంచి రాత్రి దాకా పని చేస్తే తప్ప ఇల్లు గడవదని కానీ వారి శ్రమకి తగిన గౌరవం లభించడం లేదని ఆమె అన్నారు. అందరూ కలిసి ఉత్సాహకరంగా పని చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ప్రజా సంఘాలు నాయకులు సిర్ల ప్రసాద్, అంగన్వాడీ, ఆశా, ఎండిఎం, సిహెచ్‌డబ్ల్యు, వీఓఏలతో పాటు ప్రజాసంఘాలు, నాయకులు కె.లక్ష్మి, డి.అనురాధ, ఎస్.ధనలక్ష్మి, కె.జ్యోత్స్న, పి.జయలక్ష్మి, గౌరమ్మ, ఉమా, విజయలక్ష్మి, పూర్ణ, లక్ష్మి, ఎస్.ప్రసాద్, అప్పన్నతదితరులు పాల్గొన్నారు.

